జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## గుర్తుండిపోయే రోడ్ షో

● మోదీ ట్వీట్

విజయవాడలో ప్రధాని మోదీ రోడ్ షో ముగిసింది. టీడీపీ చీఫ్ చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ విజయవాడలో చేసిన రోడ్ షో గుర్తుండిపోతుందని ప్రధాని ట్వీట్ చేశారు. గత కొన్ని రోజులుగా ఏపీలో పర్యటించిన తర్వాత ప్రజలు ఎన్డీఏకు ఓటు వేస్తారని విశ్వసిస్తున్నట్లు మోదీ తెలిపారు. మహిళలు, యువ ఓటర్లు తమకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు.

# కాంగ్రెస్ వైపు జగన్?

- మోదీపై జగన్ జంగ్
- మంత్రులతో మోదీని తిట్టిస్తున్న జగన్
- తాను తిట్టకుండా మంత్రులతో తిట్టిస్తున్న తెలివి
- బీజేపీ వల్లే పథకాలు ఆగుతాయన్న ప్రచారం
- ఇలాంటి ప్రధానిని ఎక్కడా చూడలేదన్న మంత్రి బొత్స
- ముగ్గురూ కలసి కుట్ర చేస్తున్నారన్న ఆరోపణలు
- జగన్ తీరుపై 'కమలం' కన్నెర్ర
- జగన్ కాంగ్రెస్ దరిచేరుతున్నారని బీజేపీ అనుమానం?
- జగన్ విశ్వాసఘాతకంపై బీజేపీ ఆగ్రహం
- ఢిల్లీ దృష్టికి మంత్రి బొత్స విమర్శలు
- జగన్ ఆదేశాలతోనే బొత్స విమర్శలని విశ్లేషణ
- నిన్నటివరకూ పురందేశ్వరి, సత్యకుమార్‌పై ఆరోపణలు
- ఇప్పుడు నేరుగా మోదీపైనే విమర్శలు ఎక్కుపెట్టించిన జగన్
- ఇక 'కమలం'తో జగన్ కటీఫేనా?



(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ ఎక్కడికి వెళ్లినా 'సిద్ధమా' అని మైకును ఐదారుసార్లు టపటపా కొడుతూ ప్రశ్నిస్తుంటారు. తాను మాత్రం బలమైన ప్రత్యర్ధులతో ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కాకుండా.. మంత్రులతో యుద్ధానికి సిద్ధం 'చేయించి', అతి లౌక్యం ప్రదర్శిస్తున్న వైచిత్రి. మొన్నటివరకూ తనను ఆదుకున్న మోదీపైనే, మంత్రులతో దారుణంగా తిట్టిస్తున్న జగన్.. తాను మాత్రం మోదీని పల్లెత్తు మాట అనకుండా, జాగ్రత్తగా యుద్ధం ప్రారంభించారు. అంటే.. తాము ముందే ఊహించినట్లు, జగన్ కాంగ్రెస్ కూటమికి చేరువవుతున్నారన్నది బీజేపీ అనుమానం!

సంక్షేమ పథకాలు నిలిచిపోవడానికి టీడీపీ ఫిర్యాదులే కారణమని.. అందుకు మోదీ సహకారమే కారణమంటూ, మంత్రి బొత్సతో మోదీని తిట్టించారు. చివరకు ఇలాంటి దిగజారుడు ప్రధానిని ఎప్పుడూ చూడలేదంటూ బొత్సతో దారుణంగా తిట్టించేందుకు సిద్ధమయ్యారు. అంటే.. ప్రత్యక్షంగానయినా.. పరోక్షంగానయినా మోదీపై జగన్ యుద్ధం ప్రారంభించారన్న మాట.

ఎట్టకేలకూ జగన్ ముసుగు తొలగించారు. ఐదేళ్లు మోదీతో రాజకీయంగా– కేసులపరంగా లబ్ధిపొందిన జగన్.. ఇప్పుడు మోదీపై తాను కాకుండా, తన మంత్రులతో తట్టిపోయిస్తున్న 'అతితెలివి' రాజకీయానికి తెరలేపడం, కమలం కన్నెర్రకు కారణమయింది. 'జగన్‌ది నిస్సందేహంగా అతి తెలివి రాజకీయమే. ఆయన ఆదేశాలు లేకపోతే మంత్రి బొత్స ప్రధానిని విమర్శించే సాహసం చేస్తారా? మేం అన్నీ విచారించాం. బొత్స విమర్శల వెనుక ఎవరున్నార న్నది మా పార్టీకి నివేదిక పంపించామ'ని బీజేపీ కీకల నేత ఒకరు వెల్లడించారు.

ఇప్పటివరకూ కోర్టులకు హాజరుకాకుండా బీజేపీ సాయం తీసుకున్న జగన్.. తీరా ఎన్నికల సమయంలో మోదీనే తిట్టిస్తున్న తీరు, బీజేపీకి ఆగ్రహం తెప్పిస్తోంది. తాము జగన్‌ను నమ్మవద్దని ఎన్నోసార్లు ఢిల్లీకి చెప్పినా ఎవరూ తమ మాట వినలేదని, ఎన్నికల సమయంలో జగన్ అసలు స్వరూపాన్ని మా వాళ్లు ఆలస్యంగా తెలుసుకున్నారని బీజేపీ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

"అప్పుల్లో ఉన్న రాష్ట్రానికి ఎప్పుడంటే అప్పుడు రుణాలు తీసుకున్నారు. జగన్ అక్రమార్కుల కేసులో ఇప్పటిదాకా కోర్టుకు హాజరుకాకుండా మినహాయింపు తీసుకున్నారు. కోర్టులకు హాజరుగాని ఏకైక సీఎం

మిగతా.. 2లో

# వైసీపీ మాఫియాలకు తగిన ట్రీట్మెంట్ ఇస్తాం

- వైసీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్
- వైసీపీ పాలనలో మంత్రుల గూండా గిరి
- అవినీతిలో మునిగి, రౌడీయిజాన్ని పెంచి పోషించిన వైసీపీని ఇంటికి పంపాలి
- వైసిపి మాఫియాలకు ఎన్డీఏ ప్రభుత్వంలో తగిన ట్రీట్మెంట్ ఉంటుంది
- మోదీ లక్ష్యం - ఆంధ్ర ప్రదేశ్ వికాసం
- దేశాన్ని ముక్కలు చేయాలనేదే కాంగ్రెస్ ఆలోచన
- రాయలసీమకు సాగునీరు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం
- కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అవసరం ఉంది
- కలికిరి ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ



పీలేరు,మహానాడు:

'పేదల కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం పని చేయాల్సిన వైసీపీ ప్రభుత్వం మాఫియాను పెంచి పోషించింది. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగింది. వీరి ఇసుక దాహానికి ఏకంగా అన్నమయ్య సాగునీటి డ్యాము తెగిపోయింది. ఏకంగా కొన్ని గ్రామాలు మునిగిపోయి, 39 మంది మృతికి కారణమయ్యారని తెలుసుకొని వేదన చెందాను. ఇలాంటి ఇసుక మాఫియా, ప్రశ్నించే వారిపై దాడులు, రౌడీ రాజ్యం ఆంధ్రప్రదేశ్లో తీసుకువచ్చిన వైసీపీకి కౌంటర్ మొదలైంది. ఇక వారు రోజులు లెక్క పెట్టుకోవాల్సిందేన'ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు

వైసీపీ పాలనలో మంత్రులు గూండా గిరి చేస్తారు.. ఎమ్మెల్యేలు ఇసుక దోచుకుంటారు. పూర్తిగా అవినీతిలో మునిగిపోయిన వైసీపీ పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవాలి.. రాష్ట్రంలో ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు రావాలి అని చెప్పారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభ బుధవారం పీలేరు నియోజకవర్గం, కలికిరిలో జరిగింది.

ఈ వేదిక నుంచి నరేంద్ర మోదీ మాట్లాడుతూ... "ఎంతో నమ్మకంతో ప్రజలంతా 2019లో వైసీపీని గెలిపిస్తే వారి నమ్మకాన్ని వైసీపీ తుంగలో తొక్కింది. ప్రజల పట్ల విశ్వాస ఘాతుకంగా పని చేసింది. పూర్తి అవినీతిలో కూరుకుపోయి, ఆంధ్ర ప్రదేశ్ ను రౌడీ రాజ్యంగా మార్చింది. ఈ వైసీపీ మాఫియాలకు ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో తగిన ట్రీట్మెంట్ ఇస్తాం. ప్రతి ఒక్క అవినీతిని బయటకు తీస్తాం.

ప్రతి ఒక్కరికి తాగునీరు ఇవ్వాలని కేంద్రం తీసుకువచ్చిన జలజీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ పట్టించుకున్నది లేదు. పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నాశనం చేశారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు ముందుకు సాగలేదు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ఎన్డీఏ సర్కారు వస్తే రాయలసీమ పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. పోలవరాన్ని పూర్తిస్థాయిలో నిర్మించే బాధ్యతను తీసుకుంటాం. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా ముందుకు నడుపుతాం.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

ఏ ప్రాంతమైనా ఏ రాష్ట్రమైనా, దేశమైన అభివృద్ధి చెందాలి అంటే సుస్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం అవసరం. రాయలసీమకు బలమైన అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. రాయలసీమలో అపారమైన ఖనిజ సంపద, ఆలయాలు, బలంగా పనిచేసే యువత, కష్టించి సాగు చేసే

మిగతా.. 2లో



## విజయవాడ నగర వీధుల్లో ఎన్డీఏ అగ్ర నేతల విహారం

9లో



## ఢిల్లీలోనూ డబుల్ ఆర్ టాక్స్ ముచ్చట్లే

3లో



## సీమ సం'గతే'మిటి సారూ?!

3లో



## కేరళలో 50 వేల నకిలీ ఆధార్ కార్డులు

5లో



## రానున్న ఎన్నికల్లో వైసీపీని పునాదులతో సహా పెకిలించాలి

7లో



## అందరినీ నరికేయండి వదినా

- నరికేయండి...మీరే సింగిల్ ప్లేయర్‌గా ఉంటారు
- భారతిరెడ్డికి వై.ఎస్.షర్మిలారెడ్డి చురకలు
- అవినాష్ ఓడితే అరెస్టు ఖాయమని..భయం పట్టుకుంది
- పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాడని వ్యాఖ్యలు

కడప, మహానాడు:

అడ్డొచ్చిన వాళ్లను గొడ్డలితో నరకాలి..వారే అధికారంలో ఉండాలి..

మిగతా.. 2లో



## ఏబీపై సస్పెన్షన్ ఎత్తివేత

- సస్పెండ్ న్యాయవిరుద్ధమన్న క్యాట్
- తక్షణం విధుల్లోకి తీసుకోవాలని ఆదేశం
- బకాయిలు మొత్తం చెల్లించండి
- క్యాట్ తీర్పుతో వైసీపీ సర్కారుకు షాక్

ఎన్నికల వేళ జగన్ సర్కారుకు వరస వెంట వరస షాకులు. ఇన్చార్జి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై ఈసీ వేటు వేసిన కొద్దిరోజుల వ్యవధిలోనే... జగన్ సర్కారు సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై విధించిన సస్పెన్షన్‌ను క్యాట్ తాజాగా కొట్టివేసింది. ఏబీవీని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని

మిగతా.. 2లో



## బీజేపీని బొంద పెట్టండి

రాజ్యాంగం మారుస్తామని కుట్రలు చేస్తున్నారు - నిజామాబాద్ కార్నర్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి

నిజామాబాద్, మహానాడు:

రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నిజామాబాద్ కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని ఐదేళ్లుగా అరవింద్ మోసం చేశారు.. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించలేదు. ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డుపడిన అరవింద్ మళ్లీ ఇవాళ వచ్చి రాజ్యాంగాన్ని మారుస్తామం టున్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న వారిని గద్దె దించాలి. 2021లో మోదీ జనగణన,

మిగతా.. 2లో

## మోదీకి రేడియోను గిఫ్ట్‌గా పంపిన షర్మిల

కడప, మహానాడు:



ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీసీసీ చీఫ్ షర్మిల రేడియోను గిఫ్ట్‌గా పంపారు. "రాష్ట్ర ప్రజల మన్ కీ బాత్‌ను మోదీ వినాలి. ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్, పోలవరం, కడప ఉక్కు కర్మాగారం వంటి అంశాల్లో చేసిన అన్యాయంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుక, మద్యం, ఖనిజ అక్రమాలు జరుగుతున్నా కేంద్రం నుంచి చర్యలు లేవు. వివేకా హత్య కేసులో కేంద్రం పట్టనట్లు వ్యవహరించడం యావత్ దేశానికి అవమానం." అని షర్మిల ధ్వజమెత్తారు.

## దుష్ట పాలనకు చరమగీతం పలకండి

- మంగళగిరిలో చేనేతల కుల బాంధవుల ఆత్మీయ సమావేశంలో నారా బ్రాహ్మణి
- ఎన్నికల ప్రచారంలో బ్రాహ్మణికి బ్రహ్మరథం పట్టిన మంగళగిరి వాసులు
- దారిపొడవునా పూలు చల్లుతూ, హారతులు పడుతూ ఘన స్వాగతం

మంగళగిరి:

ఓటు హక్కు ద్వారా ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పలకాలని ఆంధ్రరాష్ట్ర ప్రజలకు నారా బ్రాహ్మణి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని



మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024

# కాంగ్రెస్ వైపు జగన్?

(మొదటిపేజీ తరువాయి..)

ఆయనే. వివేకా హత్య కేసులో ఎంపి అవినాష్‌రెడ్డిని అరెస్టు కాకుండా చూసుకున్నారు. ఈడీ, సీబీఐ కేసుల్లో రిలీఫ్ తెచ్చుకున్నారు. చివరకు ఎంపి రఘురామకృష్ణంరాజుకు నర్సాపురం సీటివ్వకుండా కూడా చూసుకున్నారు. ఇవన్నీ కేంద్రంలోని మా



పార్టీ సహకారం లేకపోతే సాధ్యమయ్యేవా? కేంద్రం కన్నెర్ర చేస్తే జగన్ ప్రభుత్వం ఇన్నాళ్లు ఉండేదా? అయినా ఇన్ని మేళ్లు పొందిన జగన్, ఇప్పుడు కనీస విశ్వాసం లేకుండా నేరుగా ప్రధాని మోదీపైనే యుద్ధానికి తెరలేపారు. నిన్న మంత్రి బొత్స మాట్లాడింది ఆయన సొంత మాటలు కాదు. జగన్ చెబితేనే ఆయన మోదీని విమర్శించారు" అని ఓ బీజేపీ కీలక నేత విశ్లేషించారు.

ఇదిలాఉండగా.. బీజేపీ కీలక నేత ఒకరు, ప్రధానిపై విమర్శలకు సంబంధించి బొత్సతో మాట్లాడినట్లు బీజేపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అందుకాయన 'మీకు తెలుసు కదా? అవన్నీ నేను చేస్తానని మీరెలా అనుకుంటారు? సీఎం చెబితేనే మాట్లాడా. నాకు మోదీగారిపై ఎలాంటి కోపం లేదు. అయినా మోదీ గారి గురించి తెలిసి నా అంతట నేను ఎలా పెట్టుకుంటాననుకున్నారు? రాజకీయాల్లో ఇవన్నీ తప్పవు. మీకు తెలుసుకదా' అని సమాధానం ఇచ్చినట్లు బీజేపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

రాష్ట్రంలో కేంద్ర నిధులతో అమలవుతున్న సంక్షేమ పథకాలను, బీజేపీ అండతోనే ఈసీ ఆపివేయించిందన్న విమర్శలపై బీజేపీ ఆగ్రహంతో ఉంది. ఎప్పుడో బటన్లు నొక్కిన జగన్, వాటికి అప్పుడే నిధులు ఇవ్వకుండా, ఇప్పుడు అనుమతి కోరడం అతి తెలివికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. గతంలో ఎన్నికల ముందు.. టీడీపీ ప్రభుత్వం చేసిన రైతు రుణ మాఫీకి సంబంధించిన నిధుల విడుదలను కూడా ఈసీ అడ్డుకుని, పోలింగ్ తర్వాత విడుదల చేయాలని ఆదేశించిన వైనాన్ని గుర్తు చేస్తున్నారు. అలాంటిది తన తప్పును కూడా జగన్, బీజేపీపై రుద్దడాన్ని ఆ పార్టీ నేతలు సహించలేకపోతున్నారు.

ప్రధానంగా మంత్రి బొత్సతో మోదీని తిట్టించిన వైనంపై, బీజేపీ నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. "ఇంత దిగజారిన ప్రధానిని ఎప్పుడూ చూడలేదు. మాకు మోదీ ఇక్కడకు వచ్చి సుద్దులు చెప్పాల్సిన పనిలేదు. కూటమి స్క్రిప్టును మోదీ చదివేస్తున్నారు. ప్రధాని మాటలకు ఒకపవిత్రత ఉండాలి. ప్రధాని విలువను మోదీ తీస్తున్నారు. ఇంత దిగజారుడు ప్రధానిని నేనెప్పుడూ చూడలేద'ని బొత్స చేసిన విమర్శలను బీజేపీ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ దృష్టికి తీసుకువెళ్లింది. అటు జాతీయ నాయకత్వం కూడా జగన్ తీరుపై ఆగ్రహంతో ఉంది.

నిజానికి మొన్నటివరకూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పైనే విమర్శలకు పరిమితమైన వైసీపీ...

ఇప్పుడు నేరుగా ప్రధాని మోదీపైనే విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టడమంటే, జగన్ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నది అర్ధమవుతోందని బీజేపీ నేతలు, ఢిల్లీ నాయకత్వానికి విశ్లేషించినట్లు సమాచారం.

'కర్నాటక డెప్యూటీ సీఎం డికె శివకుమార్ ద్వారా, జగన్ కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నారని మాకు ఎన్నికలకు ముందే తెలుసు. నెంబర్‌గేమ్‌లో తేడాలొస్తే కాంగ్రెస్‌ను ఆదుకుంటామని జగన్ కాంగ్రెస్‌కు హామీ ఇచ్చిన విషయంపై, మా పార్టీలో కూడా చర్చ జరిగింది. నిన్న మోదీగారిపై బొత్స విమర్శలతో, జగన్ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నది నిజమయింది. ఇవన్నీ మా పార్టీ నిశితంగా గమనిస్తోంద'ని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు వెల్లడించారు.

# ఏబీపై సస్పెన్షన్ ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ బుధవారం తీర్పు వెలువరించింది. దానితో ఏబీని తిరిగి విధుల్లోకి తీసుకోవడం అనివార్యంగా మారింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి వెంటనే నిర్ణయం తీసుకోవలసి ఉంది. కొత్త డీజీపీ అభిప్రాయం తెలుసుకుని, దానిని ఎన్నికల సంఘానికి నివేదించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఒక ముఖ్యమంత్రికి సెల్యూట్ చేయని ఏకైక ఐపిఎస్ అధికారిగా.. దేశ చరిత్రలో రికార్డు సృష్టించిన సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, నాలుగున్నరేళ్ల న్యాయ పోరాటం ఫలించింది. జగన్ ప్రభుత్వం తనపై విధించిన సస్పెన్షన్‌ను.. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ వివిధ దశలో సవాల్ చేసిన ఏబీవీకి, ఆలస్యంగానయినా న్యాయం జరిగింది. ఆయనపై జగన్ సర్కారు విధించిన సస్పెన్షన్ చెల్లదని క్యాట్ విస్పష్టంగా ప్రకటించింది. ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ క్యాట్ ఆదేశాలు జారీ చేసింది. రెండోసారి తనను సస్పెండ్ చేయడాన్ని ఏబీ వెంకటేశ్వరరావు సవాల్ చేయడంతో క్యాట్ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలోనే వాదనలు పూర్తవ్వగా తీర్పును రిజర్వ్ చేసిన క్యాట్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఏబీ వెంకటేశ్వరారవును రెండోసారి సస్పెండ్ చేయడం న్యాయ విరుద్ధమని క్యాట్ వ్యాఖ్యానించింది.

తక్షణమే ఏబీ వెంకటేశ్వరరావుని సర్వీస్‌లోకి తీసుకుని ఆయనకు రావాల్సిన ఎరియర్స్ మొత్తం ఇవ్వాలంటూ స్పష్టం చేసింది. సస్పెన్షన్ చట్ట విరుద్ధమని, ఒకసారి సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా, రెండోసారి సస్పెండ్ చేయడం ఉద్యోగిని వేధించడమేనని ట్రిబ్యునల్ వ్యాఖ్యానించింది.

2019లో వైసీపీ అధికారం చేపట్టడంతో ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యతల నుంచి జగన్ సర్కార్ తప్పించింది. 9 నెలల పాటు పోస్టింగ్ ఇవ్వలేదు. నిఘా పరికరాల వ్యవహారం, ఇజ్రాయెల్‌కు రహస్యాలు చెరవేశారని కేసు నమోదు చేసి విధుల నుంచి తప్పించింది. దాంతో ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. తొలిసారి క్యాట్, కేంద్ర హోంశాఖలో కూడా ఊరట కలుగలేదు. సుప్రీంకోర్టుకు వెళ్లడంతో అనుకూలంగా తీర్పు వచ్చింది. బాధ్యతలు చేపట్టే సమయంలో మరోసారి ఏపీ సర్కార్ సస్పెండ్ చేసింది. దానిపై మరోసారి క్యాట్‌ను ఆశ్రయించగా విచారించింది. బుధవారం నాడు ఏబీవీకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇదీ ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కథ..

# అందరినీ నరికేయండి వదినా

(మొదటిపేజీ తరువాయి..)

ఇదే భారతి వ్యూహమంటూ పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప జిల్లాలో బహిరంగ సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. నేను నాకు ఒక ఓటు, వైసీపీకి ఒక ఓటు వేయాలని ఎక్కడా అడగలేదని తనపై చేసిన వ్యాఖ్యలకు షర్మిల ఘాటుగా స్పందించారు. వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను గొడ్డలితో నరకాలి. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి. ఇదేనా భారతి స్ట్రాటజీ అంటూ ప్రశ్నించారు. గొడ్డలితో అందరినీ నరికేయండి. అప్పుడు మీరు సింగిల్ ప్లేయర్‌గా ఉంటారని వ్యాఖ్యానించారు. ఓడిపోతే అరెస్టు ఖాయమని భయం పట్టుకుంది... అందుకే అవినాష్‌రెడ్డి ఊరు దాటిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలిపారు. ఇందుకోసం దొంగ పాస్ పోర్టులు కూడా తయారు చేసుకున్నారని వివరించారు. అవినాష్ రెడ్డి గెలిస్తే నేరం గెలిచినట్లు..షర్మిల గెలిస్తే నిజం గెలిచినట్లని తెలిపారు. షర్మిలను కలవాలంటే ఇంటికి వచ్చి కలవొచ్చు... అవినాష్‌ను కలవాలంటే జైలుకి వెళ్లి కలవాలి...ఎవరు కావాలో కడప ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

### మోదీ రాష్ట్రానికి వెన్నుపోటు పొడవలేదా?

ప్రధాని మోదీ మన రాష్ట్రానికి వస్తున్నారు. మీరు మమ్మల్ని మనుషులుగా చూసి ఉంటే 10 ఏళ్లలో ఒక్క హామీ అయినా నెరవేర్చారా? తీవ్రంగా అవమానించారు.. వెన్నుపోటు పొడిచారు. మాకు గౌరవం లేదు..విలువ లేదు. మోదీని అడుగుతున్నాం.. మీవి దిగజారుడు రాజకీయాలు కాదా అని ప్రశ్నించారు. టీడీపీతో బహిరంగ పొత్తు, జగన్‌తో అక్రమ పొత్తులో మొదటి ఐదేళ్లు బాబుతో...తర్వాత దత్తపుత్రుడు తో తొత్తులో ఉండి తీరని అన్యాయం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోళ్లు కాదు.

### ఈ 10 ప్రశ్నలకు సమాధానం చెప్పి రండి...

మా రాష్ట్ర ప్రజల మన్ కి బాత్ వినండి. మా ప్రజల పక్షాన మీకు చార్జిషీట్ పంపుతున్నాం. 10 ఏళ్లు మీరు చేసిన మోసానికి 10 ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పి ఆంధ్రలో అడుగుపెట్టాలని దుమ్మెత్తిపోశారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని తిరుపతి వేదికగా 10 ఏళ్లు హోదా ఇస్తామని చెప్పి ఎందుకు మోసం చేశారు? పోలవరం ప్రాజెక్టు పేరుతో బాబు, జగన్‌లు టెండరింగ్ పేరుతో మోసం చేశారు. ఎందుకు పోలవరానికి నిధులు ఇవ్వలేదో చెప్పండి? రాజధాని లేదు అని మీకు తెలుసు..రాజధాని నిర్మాణానికి మీరు ఎందుకు సహకారం ఇవ్వలేదు..మీకు కనీస బాధ్యత లేదా..ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పండి? వైజాగ్ స్టీల్‌ను ఆదుకోవడం మాని మీ ప్రయోజనాల కోసం అమ్మాలని చూస్తున్నారు.. దీనికి మీరు క్షమాపణలు చెప్పాలి? విభజన హామీలు ఒక్కటి కూడా వెరవేర్చలేదు.. ఇందుకు మీరు సమాధానం చెప్పాలి? రెండు కోట్ల ఉద్యోగాలు అని మోసం చేశారు..ఏపీకి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి?

### అప్పుడు దత్తపుత్రుడు..ఇప్పుడు అవినీతి పుత్రుడా?

కరెప్షన్ విషయంలో జగన్ టాప్ అని ఇప్పుడు అంటున్నారు...10 ఏళ్లు జగన్ కరెప్షన్ మీకు కనపడలేదా ? కేంద్రంలో అధికారంలో ఉండి జగన్ అవినీతిపై మీకు బాధ్యత లేదా? అప్పుడు దత్తపుత్రుడు...ఇప్పుడు అవినీతి పరుడా? రాష్ట్రంలో లిక్కర్ మాఫియా మీకు తెలుసు. కేంద్రంలో అధికారంలో ఉండి మీరు గాడిదలు కాశారా? వివేకా హత్య విషయంలో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయాలని సీబీఐ చూసింది. దానినే తన్ని తరిమేశారు...అప్పుడు మీరు ఏం చేశారు? అరెస్ట్ కాకుండా అడ్డుకున్నది మీరు? మీ దత్త పుత్రుడు కి మద్దతుగా ఉన్నది మీరు కాదా? ఈ 10 ఏళ్ల చార్జిషీట్‌లోని ప్రశ్నలకు సమాధానాలు రాసి ఇవ్వండి...లేకుంటే ఈ రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదని నిలదీశారు.



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# వైసీపీ మాఫియాలకు తగిన ట్రీట్మెంట్ ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

రైతులు, పర్యాటక రంగం నిండుగా ఉండే ప్రాంతం. ఈ ప్రాంతాన్ని సరైన రీతిలో అభివృద్ధి చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఆ బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది.

రాష్ట్రంలో, దేశంలో ఒకే రకమైన నాయకత్వం ఉంటే పరస్పర సహకారం చాలా చక్కగా ఉంటుంది. రాయలసీమపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధిలో అందనంత ఎత్తుకు తీసుకువెళ్లే బాధ్యత ఎన్డీఏ సర్కార్ తీసుకుంటుంది. ఉపాధి పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు నిరోధించేలా పనిచేస్తాం. మోడీ లక్ష్యం ఆంధ్ర ప్రదేశ్ వికాసం. దాన్ని కచ్చితంగా నెరవేర్చుదాం. గత ఐదేళ్లలో కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ ప్రాభవాన్ని తిరిగి నెలకొల్పుతాం.

దేశానికి బలమైన నాయకత్వం ఉంటే దేశం తలెత్తుకుని ఉంటుంది. అరబ్ దేశాలతో ఎన్నడూ లేనట్లుగా భారత్ సంబంధాలు మెరుగయ్యాయి. ఖతార్లో చిక్కుకున్న దేశ ప్రజలను సురక్షితంగా తీసుకురాగలిగాం. మోడీ జాతి నిర్మాణ బాధ్యతను తీసుకున్నాడు. సరికొత్త భారతదేశం, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలని భావిస్తున్నాడు. ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి వర్గాన్ని అత్యున్నతంగా నిలపాలని భావిస్తున్నాడు. మోడీకి ఈ సమయంలో మీరు అండగా నిలవాలి.

### రాష్ట్ర అభివృద్ధికి మోడీ గ్యారంటీ ఉంటుంది

భారతదేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ముందుకు వెళ్తున్నాం. జాతీయ రహదారులు, రైల్వేలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశాం. దేశంలో సౌకర్యాలు మౌలిక వసతులు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సైతం మోడీ గ్యారెంటీ ఉంటుంది. నంద్యాల – ఎర్రగుంట్ల రైల్వే లైను అలాగే కడప బెంగళూరు రైల్వే లైను మంజూరు అయింది. దేశంలో పారిశ్రామిక కారిడార్లు వచ్చినట్లుగా రాష్ట్రంలో కూడా విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేస్తాం. దక్షిణ భారతదేశంలో కూడా బుల్లెట్ ట్రైన్ అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో కూడా బుల్లెట్ ట్రైన్ పరుగులు ఉంటాయి. రాయలసీమ రైతుల కరువు తీరుస్తాం.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు ఇక్కడ ఉద్యాన పంటల రైతులకు తగిన ప్రోత్సాహం ఇస్తాం. అత్యంత ఆధునిక కోల్డ్ స్టోరేజీల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఈ ప్రాంతానికి తీసుకొస్తాం. ఇప్పటికే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ క్లస్టర్ ను మొదలు పెడుతున్నాం. అలాగే చిత్తూరు ప్రాంత రైతులకు టమాటా ప్రాసెసింగ్ యూనిట్ అవసరం ఉంది. దీన్ని ఈ ప్రాంతంలో వచ్చేలా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు చూపించడం, యువ శక్తిని చక్కగా వినియోగించుకోవడంలో ఎన్డీఏ సర్కారు దృష్టి పెడుతుంది.

ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను అలాగే రాజంపేట బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్, కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావులను మంచి మెజారిటీతో ఢిల్లీ పంపిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

# దుష్ట పాలనకు చరమగీతం పలకండి

(మొదటిపేజీ తరువాయి..)

చంద్రశేఖర్‌కు సంఘీభావంగా చేనేత కుల బాంధవుల ఆత్మీయ సమావేశము జరిగింది.

గుంటి నాగరాజు, ఆకురాతి నాగేంద్రం, మునగాల నివాసరావు, జొన్నాదుల బాలకృష్ణ, గాజుల నివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నారా బ్రాహ్మణి ,గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్న, టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ...మంగళగిరి ప్రజలు తమ కుటుంబసభ్యులని, లోకేష్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలి. అధికారంలోకి రాగానే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామం.

### చేనేత హబ్‌గా మంగళగిరి:

మంగళగిరి చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు కోసం నారా లోకేష్ ఎంతో తపిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీగారిని మంగళగిరి చేనేత శాలువాతో లోకేష్ సత్కరించారు. అధికారంలోకి రాగానే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తాం. పవర్ లూమ్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ కు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలు చేస్తాం. నేతన్నలకు ఇన్సూరెన్స్ కల్పిస్తాం. ముడి సరుకులు, నూలు, రంగులపై సబ్సిడీ పునరుద్ధరిస్తాం. పండుగ కానుకల్లో చేనేత వస్త్రాలను కూడా చేర్చి అందిస్తాం.ప్రతి నియోజకవర్గంలో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తాం.

పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి. మంగళగిరి వాసులంతా నారా లోకేష్ గారిని గెలిపించడమే కాదు...80 వేలకు పైగా మెజారిటీ ఇవ్వాలి. ధరల బాదులు, పన్నులు, చార్జీల మోతతో మధ్య తరగతి , పేదలను రోడ్డున పడేసిన జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి. అన్ని వర్గాలను ఆదుకునేలా మేనిఫెస్టో రూపొందించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తారు. ఈ ఆత్మీయ సమావేశంలో నందం అబద్దయ్య,చిల్లపల్లి నివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, మునగపాటి మారుతిరావు, కోసూరి రాజా, గుత్తికొండ ధనుంజయరావు, కాండ్రు నివాసరావు, పెండెం శివరామ కృష్ణ, ఊట్ల మన్నారాయణ, కారంపూడి అంకమ్మరావు, మంద్రు రాము, జగ్గారపు రాము, వింజమూరు ఆషాబాల, మున్నంగి శివ శేషయ్య, బట్టు చిదానంద శాస్త్రి పాల్గొన్నారు.

### మంగళగిరి నియోజకవర్గంలో నారా బ్రాహ్మణి ఎన్నికల ప్రచారం:

దుగ్గిరాల మండలం ఈమని పంచాయతీ నల్లమేకలవారి పాలెంలో కొలువైన గోపయ్య స్వామి సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయం, రామాలయం, కృష్ణుడు, నాగేంద్ర స్వామి ఆలయాల్లో నారా బ్రాహ్మణి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేశారు. ఓల్డ్ మంగళగిరిలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం మంగళగిరి బాప్టిస్టు కాలనీలోని చర్చిలో ప్రార్థనలు చేశారు.

# బీజేపీని బొంద పెట్టండి

(మొదటిపేజీ తరువాయి..)

కులగణన చేయలేదు. రాజ్యాంగాన్ని మార్చడానికి, రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర చేస్తున్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేయండి. ఇష్టారాజ్యంగా రాజ్యాం గాన్ని మార్చుకుంటూ పోతే దేశంలో ప్రజస్వామ్యం బ్రతుకుతుందా? గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు దేశంలో ప్రజాస్వా మ్యానికి ప్రమాదం పొంచి ఉంది. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది.. నరేంద్రమోదీ తెలం గాణకు ఇచ్చింది...బీజేపీ తెచ్చింది ఏమీ లేదు.. గాడిదగుడ్డు తప్ప. రాష్ట్రంలో బీజేపీని బొందపెట్టాలి. బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచే బాధ్యత తమదని తెలిపారు.

### నిజామాబాద్‌కు రింగ్‌రోడ్డు వేయిస్తా...

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చాం. రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సదుపాయం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5 లక్షలు ఉచితంగా ఇస్తున్నాం. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపాం. వంద రోజుల్లో ఇన్ని చేసిన కాంగ్రెస్‌ను ఏం చేశారని కేసీఆర్ మాట్లాడుతుండు. బిడ్డ బెయిల్ కోసం నిజామాబాద్ ఆత్మగౌరవాన్ని బీజేపీ కాళ్ల దగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.

3

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024

## విదేశీ పర్యటనకు కోర్టును
## అనుమతి కోరిన జగన్



**విజయవాడ,మహానాడు:**
విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో సీఎం జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 17 నుంచి జూన్ 1 మధ్య లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. దేశం విడిచి వెళ్లవద్దన్న బెయిల్ షరతు సడలించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు, కౌంటరు వేయాలని సీబీఐని ఆదేశించింది. విచారణ రేపటికి వాయిదా వేసింది.

## ఎన్డీఏకు మద్దతు ప్రకటించిన ఏపీ పెన్షనర్ల సంఘం

- సుజనాకు మద్దతు

**విజయవాడ, మహానాడు**
పెన్షనర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలంటూ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం అమరావతి విభాగం ఓటర్లకు పిలుపు ఇచ్చింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనాకు మద్దతు ప్రకటించింది. ఎన్డీఏ అభ్యర్థులకు ఓటేయాలంటూ కరపత్రాలను సుజనా చౌదరి ద్వారా విడుదల చేశారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేయాలని, ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పెన్షనర్ల సంఘం తమ కరపత్రాల్లో విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు 30వేల కోట్ల రూపాయలని సంఘం వివరించింది.

జగన్ ప్రభుత్వ విధానాలతో అందరి బతుకులు రోడ్డునపడ్డా యని సంఘం నేతలు దుయ్యబట్టారు. సుజనాను కలిసినవారిలో ఏపీ సచివాలయం సంఘం మాజీ అధ్యక్షుడు గురవయ్య, ఏపీఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు-జేఏసీ మాజీ చైర్మన్, అఖిల భారత పెన్షనర్ల సమాఖ్య మాజీ ప్రధాన కార్యదర్శి జి.పూర్ణచంద్రరావు, సంఘం నేతలు విజ్ డం చౌదరి, పి.నాగరాజు, ఆచంట రామారాయుడు, డి.క్రిస్టోఫర్, ఆర్.రామమూర్తి నాయుడు, వి.కృష్ణమనాయుడు, పి.పిచ్చయ్య, సీహెచ్ సుభాష్ చంద్రబోస్, సీహెచ్ నివాసరావు, టి.వెంకటనర్సయ్య, వై.దాసయ్య, పి.పద్మనాభం ఉన్నారు.



## రెండేళ్లలో ఎస్సెల్బీసీ పనులు పూర్తి చేసి నీళ్లు అందిస్తాం

- దేవరకొండను సస్యశ్యామలం చేస్తా
- బైక్ ర్యాలీలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి

**నల్గొండ,మహానాడు**
రెండేళ్లలో ఎస్సెల్బీసీ సొరంగం పనులను పూర్తి చేసి నీళ్లు అందిస్తామన్నారు నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి. దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేట, కొండమల్లేపల్లి మండలాల్లో సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు.

డిండి, అక్కంపల్లి, పెద్దగట్టు ఎత్తిపోతల పథకం పనులను కూడా పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం చేస్తామన్నారు. బాలు నాయక్ తో కలిసి దేవరకొండను మిగతా నియోజవర్గాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు తగిన గుణంపాఠం చెప్పాలని సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకిచ్చిన మెజార్టీ కంటే అధిక మెజార్టీ ఇచ్చి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే బాలునాయక్ దేవరకొండ ప్రజానీకాన్ని కోరారు. ఎమ్మెల్యే నిధులకు, ఎంపీ నిధులు తోడైతే దేవరకొండను మరింత అభివృద్ధి చేసుకునే అవ కాశముందన్నారు. తాత గడ్డంపల్లి నారాయణరెడ్డి, నాన్న జానా రెడ్డి మాదిరిగానే తన అన్న రఘువీర్ రెడ్డికి ప్రజాసేవ చేసే అవకాశాన్ని కల్పించాలని న్జానసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అభ్యర్థించారు.

దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచి రఘువీర్ రెడ్డి చరిత్ర సృష్టిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## సీమ సం'గతే'మిటి సారూ?!

అందరూ ఒక్కటై 52 సీట్లకు గాను
49 సీట్లు వైసీపీకి కట్టబెట్టిన
రాయలసీమలో.. సీమ బిడ్డగా,
రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ప్రధాన
సమస్యల పట్ల కనీస స్పందన
లేకుండా.. అందరూ ఒక్కటై
నన్ను ఓడించడానికి
ప్రయత్నిస్తున్నారు అన్నాడు.
ఇంట్లో, బయట, సింకు అన్నాడు.
సిద్ధాంతాల మధ్య యుద్ధం
అన్నాడు. ఇలా తనపై
సెంటిమెంటు కురిపించే
ప్రయత్నాలు చేస్తున్న సీఎం
జగన్, తాను పుట్టిన సీమకు..
తనను సీఎంను చేసిన సీమకు
ఏం చేశారో మాత్రం,
ఇప్పటిదాకా ఒక్క వేదిపైనా
చెప్పకపోవడమే వింత. జగన్
పట్టించుకోని.. పల్లెత్తు
ప్రస్తావించని సీమ రోదన ఓసారి
చూద్దాం.



రాయలసీమ నీటి సమస్య గురించి
ఒక్క మాట లేదు.
సీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం
గురించి డైలాగులు లేవు.
102 ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఎందుకు
ప్రీక్లోజర్ అయ్యాయో తెలియదు.
సొంత జిల్లాల్లో కొట్టుకుపోయిన
అన్నమయ్య ప్రాజెక్ట్ గురించి
ఊసే లేదు.
డ్రిప్ ఇరిగేషన్ ఎందుకు ఎత్తేసావు
అంటే సమాధానం రాలేదు.
కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏమైందో
చెప్పలేదు.
కర్నూల్ మెగా సీడ్ పార్క్ ఎందుకు
వెళ్ళిపోయిందో చెప్పలేదు.
పది వేల మందికి ఉపాధిని ఇచ్చే
అమర్ రాజాని ఎందుకు
గెంటేసాడో చెప్పలేదు.
జాకీ కంపెనీ ఎందుకు వెళ్లిపోయిందో
చెప్పలేదు.
పెద్దిరెడ్డి కొట్టేస్తున్న కొండల గురించి
మాట్లాడలేదు.
పనులు లేక సీమ ప్రజలు వలస వెళు
_ంటే, సమాధానం ఉండదు.
హంద్రీ నీవా, గాలేరు నగిరి ఏమైందో
స్టేటస్ లేదు.
అన్నిటికీ మించి, సీమలో(కర్నూల్)
పెట్టే న్యాయ రాజధాని అడ్రెస్
చెప్పలేదు !

**- ప్రదీప్, నందిగామ**

# ఢిల్లీలోనూ డబుల్ ఆర్ టాక్స్ ముచ్చట్లే

4.

- ఒక ఆర్ తెలంగాణ నుంచి డబ్బు పంపిస్తారు
- ఇంకో ఆర్ ఢిల్లీలో తీసుకుంటారు
- ఆర్ ఆర్ టాక్స్ కలెక్షన్లు ఆర్ ఆర్ ఆర్ సినిమాను మించిపోతున్నాయి
- కాంగ్రెస్‌కు ఏటీఎంగా మారిన తెలంగాణ
- ఎన్నికల ముందు అదానీ-అంబానీల గురించి మాట్లాడిన రాహుల్
- ఆ తర్వాత వారిపై విమర్శలు ఆపేశారు
- రాహుల్ ఎంత బ్లాక్‌మనీ తీసుకున్నారో చెప్పాలి
- కాంగ్రెస్-బీఆర్ఎస్ హైదరాబాద్‌ను మజ్లిస్‌కు లీజుకి ఇచ్చాయి
- రాహుల్ రామమందిరానికి తాళం వేస్తారట
- కరీంనగర్ , వరంగల్ బహిరంగ సభలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**కరీంనగర్ /వరంగల్:**
తెలంగాణలో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు ఓటమిని ఇప్పటికే అంగీకరించాయి. ఇప్పటికే కరీంనగర్‌లో బీజేపీ ఎంపీ గెలుపు ఖాయమన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ఓటమి ఖాయం కాబట్టి అతి కష్టం మీద ఎవరినైనా ఎన్నికల్లో పోటీకి ఒప్పించగలిగింది. ఇక్కడ బీఆర్ఎస్ జాడలేదు. బీజేపీతో వరంగల్‌కు పాత అను బంధం ఉంది. ఇక్కడ కూడా బీజేపీ ప్రజల ఆశీస్సులతో గెలుస్తుంది.

తెలంగాణలో మీ ఉత్సాహం, ఆశీస్సులు అమోఘం. ఇంకొకటి చెప్పగలను! నాలుగో దశలో కాంగ్రెస్ సాధారణ భూతద్దం సరిపోదు. కాంగ్రెస్‌కు సీట్లు దొరకాలంటే మైక్రోస్కోప్ అవసరం. బిజెపి ఎప్పుడూ నేషన్ ఫస్ట్ అనే సూత్రం మీద నడుస్తుంది, అయితే తెలంగాణలో కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ - ఫ్యామిలీ ఫస్ట్ అనే సూత్రంపై నడుస్తాయి. కాంగ్రెస్-



బీఆర్ఎస్అనుసంధానం-అవినీతి! కాంగ్రెస్-బీఆర్ఎస్ చేరికలు- బుజ్జగింపు రాజకీయాలు! కాంగ్రెస్ బీఆర్ఎస్‌లో చేరింది - వారి నమూనా జీరో గవర్నెన్స్!

దేశంలో సమస్యలకు పెద్ద తల్లి కాంగ్రెస్. ఫ్యామిలీ ఫస్ట్ అనే విధానం వల్ల కాంగ్రెస్ కూడా పీవీ నరసింహారావును అవమానించింది. ఆయన మరణానంతరం ఆయన భౌతికకాయాన్ని కూడా కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించింది ఎన్డీయే ప్రభుత్వం.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బుజ్జగింపుల పూర్వం చాలా బలంగా ఉంది. ఇన్నాళ్లకు ఇద్దరూ హైదరాబాద్‌ను ఎంఐఎంకు లీజుకు ఇచ్చినట్లే. తొలిసారిగా ఎంఐఎంకు సవాల్ విసిరింది బీజేపీనే. ఇద్దరూ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు కానీ వెనుక నుంచి ఇద్దరూ ఒకే అవినీతి సిండికేట్‌లో భాగమే.

ఆర్ ఆర్ ట్యాక్స్ పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ఇక్కడ చర్చ ఏమిటంటే ఆర్ ఆర్ ట్యాక్స్ లో ఆర్ కోసం ఒక భాగం మొదట హైదరాబాద్‌కు వెళుతుంది. మిగిలిన భాగాన్ని మరో ఆర్ కోసం ఢిల్లీకి పంపుతారు. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ జాడ లేదు. 40 ఏళ్ల క్రితం బీజేపీకి ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండగా, వారిలో ఒకరు వరంగల్



ప్రాంతానికి చెందిన వారు. భాజపాకు కష్టకాలంలోనూ వరంగల్ ప్రాంతం ప్రజలు పార్టీకి అండగా నిలిచారు.

కాంగ్రెస్ యువరాజుకు అమెరికాలో 'థర్డ్ అంపైర్' అయిన 'సిద్ధాంతకర్త మరియు మార్గదర్శకుడు' . సామ్ పిట్రోడా కూడా ఉన్నందున ముర్మును రాష్ట్రపతిని చేయడం కాంగ్రెస్ వ్యతిరేకించింది. సామ్ పిట్రోడా ముదురు రంగు చర్మం గల వారు ఆఫ్రికాకు చెందిన వారని ఆయన చెప్పారు. శరీర ఛాయలు ను బట్టి ఆటలు ఆడేందుకు యువరాజుకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఇలా మాట్లాడి నా దేశ ప్రజలను అవమానిస్తున్నారు.



కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను అవినీతి మయం అని ప్రధాని అన్నారు. ఇద్దరూ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు కానీ తెరవెనుక ఇద్దరూ ఒకే అవినీతి సిండికేట్‌లో భాగమే. బిఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఓట్ల కోసం డబ్బు ఆరోపించింది, కానీ అది ఎప్పుడూ దర్యాప్తు చేయబడలేదు మరియు అదేవిధంగా కాంగ్రెస్ ను కాళేశ్వరం స్కామ్ అని ఆరోపించింది, కానీ కాంగ్రెస్ కూడా బి ఆర్ ఎస్ పై ఇప్పటి వరకు ఎటువంటి విచారణ ప్రారంభించలేదు.

ఈ రోజుల్లో తెలంగాణ నుండి ఢిల్లీ వరకు డబుల్ ఆర్ టాక్స్ గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ చిత్రాన్ని కూడా డబుల్ ఆర్ అధిగమించింది. ఈ డబుల్ ఆర్ ట్యాక్స్ కొద్ది రోజుల్లోనే వేల కోట్ల రూపాయలను కొల్లగొట్టే విధంగా కాంగ్రెస్ రాష్ట్రంలో దోచుకుంది. ఒక ఆర్ తెలంగాణను దోచుకుని ఢిల్లీలో కూర్చున్న మరో ఆర్‌కి డబ్బులు ఇస్తాడు. కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ గత ఐదేళ్లుగా ఐదుగురు పారిశ్రామికవేత్తల ప్రశంసలు గుప్పిస్తూ ఆ తర్వాత అంబానీ-అదానీలకు మారారు.

కానీ ఎన్నికలు ప్రకటించిన వెంటనే అంబానీ-అదానీల పేర్లను తీసుకోవడం మానేశాడు. రాత్రికి రాత్రే అంబానీ-అదానీల పేరు చెప్పడం మానేసిన రాహుల్‌గాంధీ ఎంత నల్లధనం తీసుకున్నారో దేశం మొత్తానికి సమాధానం చెప్పాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి బుజ్జగింపులు చేస్తున్నాయి. ఇన్ని సంవత్సరాలు కాంగ్రెస్-బీఆర్ఎస్ హైదరాబాద్‌ను ఏఐఎం ఐఎంకు లీజుకు ఇచ్చాయి కానీ తొలిసారిగా ఏఐఎంఐఎంను బీజేపీ సవాల్ చేసింది. బిజెపి నుండి ఈ సవాలుపై ఎంఐఎం భయపడటమే కాదు, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ దాని కంటే ఎక్కువ భయపడుతున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఏఐఎంఐఎంకు మద్దతిస్తున్నాయి.

కాంగ్రెస్ ప్రజలను ఎలా మోసం చేస్తుందో తెలంగాణ ప్రజల కంటే ఎవరికీ తెలియదు. వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకునేందుకు లోక్ సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు వాయిదా వేస్తున్నారు. వారు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటామని మా దేవుళ్లపై ప్రమాణం చేస్తారు, మరోవైపు వారు సనాతన ధర్మాన్ని అవమానిస్తారు.

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాలకు పింఛన్ ఇస్తానని, 250 చదరపు గజాల భూమి ఇస్తానని, మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తానని హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు కానీ నేటికీ ఆ డబ్బుల కోసం మహిళలు ఎదురుచూస్తున్నారు, తెలంగాణా పవర్ కోతలు విపరీతంగా పెరిగి ప్రజలు జీవించడం కష్టంగా మారింది. ఇలాంటి నమ్మకద్రోహ కాంగ్రెస్ ఈ దేశానికి, దేశ ప్రజలకు ఎలాంటి మేలు చేయదు.

తెలంగాణ సంస్కృతికి, భక్తికి ప్రసిద్ధి. అయోధ్యలో నిర్మించిన రామమందిరం స్తంభాలు, తలుపులు తెలంగాణ ప్రజలు పంపిన వస్తువులతో నిర్మించబడ్డాయి. దేశంలోని ప్రతి వ్యక్తి రాముని దర్శనం చేసుకోవాలని కోరుకుంటాడు కానీ కాంగ్రెస్ మాత్రం రామమందిరానికి తాళం వేయాలని ఆలోచిస్తోంది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తోసిపుచ్చి రామమందిర నిర్మాణాన్ని ఆపేందుకు రాహుల్ గాంధీ కుట్ర పన్నుతున్నారని కాంగ్రెస్ మాజీ నేత ఒకరు వెల్లడించారు.

రామ మందిరాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుండే తరిమి కొట్ట గలరని రాహుల్ గాంధీకి తెలియదు. దేశంలో మరోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, స్థానిక బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మోదీని బలోపేతం చేయాలని గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాల్లో వేదికపై కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్, పెద్దపల్లి అభ్యర్థి గోమాస నివాస్, ఆదిలాబాద్ అభ్యర్థి గోడం నగేష్, వరంగల్ అభ్యర్థి అరూరి రమేశ్, పార్టీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024

# అన్నదాత ఆర్తనాదాలు

- ధాన్యం కొనండి మహాప్రభో
- ప్రకృతి దోబూచులాట
- ప్రకటనలకే పరిమితంగా ప్రభుత్వం
- ఆరు లక్షల ఎకరాల్లో సార్వాసాగు
- అలంకారప్రాయంగా ఆర్బికేలు
- సంచులు స్టాక్ నిల్
- లారీలు ఖాళీ లేవు. రోడ్లు పక్కనే గుట్టలు గుట్టలుగా ధాన్యం
- దయనీయ స్థితిలో అన్నదాతలు
- రోజుల తరబడి రైతులు పడిగాపులు



–పట్టించుకునే నాధుడు కరువు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముడుపోక అన్నదాతలు ఆర్తనాదాలు చేస్తున్నారు. ధాన్యాన్ని కొనండి మహాప్రభో అంటూ గావు కేకలు పెడుతున్నారు .ఈ కేకలు ఎవరికి వినిపించడం లేదు. కాదు కాదు పట్టించుకోవడం లేదు .మరోపక్క తరుముకొస్తున్న తుఫానుతో పకృతి రైతులతో దోబూతులాడుతోంది. కాగా ప్రకటనలకే పరిమితం అవుతూ ప్రభుత్వం ప్రచారాలతో సరిపెట్టుకుంటుంది. అట్టహాసంగా ప్రారంభించిన ఆర్.బి.కె (రైతు భరోసా కేంద్రాలు) అలంకారప్రాయంగా మారాయి. ఈ కేంద్రాలు సంచులు స్టాకు లేవు ..

లారీలు ఖాళీ లేవు అనే మాటలకు పరిమితమయ్యాయి . దీంతో రోడ్ల ప్రక్కనే గుట్టలు గుట్టలుగా ధాన్యపు రాశుల నిల్వలు కానవస్తున్నాయి . రోజుల తరబడి రైతులు పడిగాపులు పడాల్సి వస్తుంది. పట్టించుకునే నాధుడు లేక దిక్కులు చూస్తున్న అన్నదాత ఉమ్మడి కృష్ణాజిల్లాలో మనకు కానవస్తున్నాడు. రైతు గోల ఎవరికి పట్టడం లేదు. రైతు కష్టంపై జాలి లేదు. రైతు నష్టం పై అంచనా లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో అమ్ముకోలేక సతమతమవుతున్న రైతుల దయనీయ స్థితి గ్రామాల్లో కానవస్తుంది . ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఏటా దాదాపు 2 .50 లక్షల హెక్టార్లలో రైతులు ఖరీఫ్ సీజన్లో సార్వ పంటగా వరి పంటను సాగు చేస్తారు .అంటే దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో వరి పంట ఈ కాలంలో సాగు అవుతుంది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు కష్టనష్టాలకు తట్టుకొని రైతులు ఈ సాగు చేస్తున్నారు.ఈ ఏడాది అత్యధికంగా 1061 తెలుపు రకం ధాన్యం తో పాటు 13 18 11 21 తదితర ఎరుపు రకం వరి పంటను రైతులు సాగు చేశారు .ఎండకు ఎండి వానకు తడిసి పంటను సాగు చేశారు. సకాలంలో వర్షాలు కురిసినా కురవక పోయినా అధిక వర్షాలతో ముంపుకు గురైనా సాగునీరు ఇబ్బందులు ఎదురైనా పెట్టుబడి ఖర్చులు తడిసి మోపెడైనా నోరెత్తకుండా రైతాంగం భరించారు . అంత కష్టపడి పండించిన పంటను సకాలంలో అమ్ముకోలేకపోవడమే వాటన్నింటికీ మించిన భారంగా రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది ప్రకటించిన కనీస మద్దతు ధర కొంతమేర ఊరట గానే ఉంది. కాని అది అన్నదాతలకు అందని ద్రాక్షగా మారింది .కొనుగోళ్లు సన్న గిల్లడంతో అమ్మకాలు మందగించి రైతులు రోడ్లపాలవుతున్నారు . ధాన్యపు రాశుల వద్ద రేయనక పగలనకా గడుపుతున్నారు. సందట్లో సడే మీ అంటూ దళారులు దండుకుంటున్నారు .సచ్చినోడి పెళ్ళికి వచ్చినదే కట్నం ఉన్నట్టుగా రైతులు అనేక చోట్ల తమ ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధర ప్రకారం 1061 తెలుపు రకం ధాన్యానికి 77 కిలోల బస్తా కు గాను 1640 రూపాయలు వచ్చే అవకాశం ఉండగా ఆర్పీకే ల ద్వారా కొనుగోళ్లు అరకొరగా జరగడంతో ఈ ధాన్యం ను బస్తా 1250 నుంచి 1300 రూపాయలకే తెగ నమ్ముకోవాల్సి వస్తుంది .ఫలితంగా రైతు దాదాపు 400 రూపాయలు కోల్పోతూ ఒక్క ఎకరానికి 14 వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. అదే రకంగా ఎరుపు రంగు దాన్యం రైతులు సైతం ఇదేవిధంగా నష్టాన్ని చవి చూడాల్సి వస్తుంది .సార్వాసాగు ఆరంభం నుంచి ఇప్పటివరకు పెట్టుబడి ఖర్చు ఎకరానికి 30 వేల రూపాయల వరకు ఉంటుందని రైతాంగం చెప్పుకొస్తున్నారు. ఒక డీఏపీ కట్ట ధర 1350 నుంచి 1400 రూపాయలు పలుకుతుండగా ప్రస్తుతం కోత కోసే మిషన్కు గంటకు 3200 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఇవి కాకుండా తదితరు ఎరువులు మందుల ధరలు అధిక మొత్తంలో ఖర్చు అవుతున్నట్టు పేర్కొంటున్నారు. ఆర్ బి కే ల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినా ఆచరణలో ఆ కార్యక్రమం పక్కాగా అమలు కావడం లేదు. ధాన్యం కొనుగోలు కోసం 5 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు ప్రభుత్వం నుంచి ప్రకటనలు ఇవ్వబడ్డాయి .ఇవన్నీ సక్రమంగా అమలు జరిగితే అన్నదాత కొంతైనా ఉద్ధరించబడతాడు. కాని ఇందుకు సంబంధించి అనేక ఆంక్షలు ,నిర్లక్ష్యం, బాధ్యతలేని తనం రైతును నట్టేట ముంచుతుంది .ఎకరానికి 1061 తెలుపు రక్తం ధాన్యం 35 బస్తాల నుంచి 40 బస్తాల మేర దిగుబడులు వస్తున్నాయి. అదే ఎరుపు రకం దాన్యం అయితే 40 నుంచి 50 బస్తాలమేర దిగుబడులు వస్తున్నాయి. ఈ దాన్యాన్ని సక్రమంగా సకాలంలో ఆర్.బి.కెలు కొనుగోలు చేసి మిల్లర్ల ద్వారా సక్రమంగా అమ్మకాలు చేపడితే రైతుకు ప్రభుత్వ కనీస మద్ద ధర లభిస్తుంది. అప్పుడు తెలుపు రంగు ధాన్యం పండించిన రైతు కు ఎకరానికి 57 వేల రూపాయల మద్దతు ధర సొమ్ములు లభిస్తాయి .అలాగే ఎరుపు రంగు దాన్యం పండించిన రైతులకు అయితే 60 వేలకు పైబడి చేతికి వెళ్తాయి . కానీ రైతులకు ఎదురవుతున్న ఆటంకాలు , సవాళ్లు ఈ కనీస మద్దతు ధరను మింగేస్తున్నాయి . దీంతో ఆరు లక్షల ఎకరాల్లో కనీసం మూడు లక్షల ఎకరాల పంట దళారుల పాలవుతోంది .ఫలితంగా రైతాంగం దాదాపు 420 కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది.అలాగే తేమ శాతం అధికంగా ఉందంటూ సంచులు స్టాకు లేవంటూ లారీలు కొరతంటూ రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నారు . ఇదిలావుండగా మరోపక్క వాతావరణం రైతులతో దోబూచులాడుతుంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫానుతో భారీ వర్ష సూచన ఉన్నట్టు వాతావరణ శాఖ తెలియజేయడంతో రైతుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. చేతికి వచ్చిన పంట నోటికి అందదనే భయంతో తమ ధాన్యాన్ని కారు చౌకగా అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో పెట్టుబడి ఖర్చులు కూడా రావనే బెంగ రైతు ల ముఖాల్లో కానవస్తుంది. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాలకు అధికారులకు పార్టీలకు స్పష్టమైన అవగాహన లేకపోవడం ఇందుకు కారణమనే విమర్శ బహిరంగంగా వినిపిస్తుంది. కనీసం రైతు స్థితి గతులను బాగోగులను కష్ట నష్టాలను సమాజానికి తెలియచెప్పే సాధనాలు కళ్ళు తెరవడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులు సాగు చేయడం కన్నా చేతులు కట్టుకుని కూర్చోవడం మేలనే పరిస్థితికి నెట్టబడతారనడంలో అతిశయోక్తి లేదు .ఈ పరిస్థితులను సినిమాలుగా తీసి కోట్లు సంపాదించు కోగలరేమోగాని నిజ జీవితంలో రైతులను ఆదుకునే "మహర్షి "మాత్రం కానరావడం లేదు.

(వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకుని, ఆంధ్రులు కోరి కష్టాల గోతిలో దిగేరు.. మళ్లీ అదే పార్టీ ఎన్నికల్లో వస్తే, నాశనమైన ఆంధ్ర అధపాతాలానికే.. అందుకే ఉచిత తాయిలాలతో వారు ఓటు బ్యాంకు తయారు చేసుకున్నారు)

**- వీర్ల కృష్ణ**

**భారతీయ జనతా పార్టీ ఓబిసి జోనల్ ఇంచార్జ్,**

**(అమలాపురం, నరసాపురం, మచిలీపట్నం జిల్లాలు)...**

## జగన్ ఐదేళ్లపాలనలో

# మెరుపుల కంటే మరకలే ఎక్కువ

- జగన్ పాలన- సమగ్ర అంశాలపై విశ్లేషణ

(పిపిఎన్ ప్రసాద్)



జగన్ సర్కార్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన అంశాల్లో కీలకమైనవి.. మూడు భాగాలుగా విభజిస్తే.. సంస్కరణలు.. వ్యక్తిగత అంశాలు.. రాష్ట్ర అంశాలు. ఈ ఏడాది ఎన్నికల జరిగే అవకాశం నేపథ్యంలో పురోగతి ఫలితాలు పై ఒక విశ్లేషణ.

### 1. సంస్కరణలు:

**నాడు నేడు:** బడుల ఆధునీకరణ ఆంగ్ల మాధ్యమం లో బోధన వలన సానుకూలత ఉంది అయితే ఉపాధ్యాయుల నియామకం చేపట్టి దశలవారీగా ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన చేపట్టి ఉంటే.. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు ఉండేవి. బడుల విలీనం పెద్ద మైనస్. నాడునేడు ఒ అమ్మఒడి వలన ఆమేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగిన దాఖలాలు లేవు. సచివాలయాలు: పని తక్కువ ఖర్చు ఎక్కువ 70 వేల మంది ఉద్యోగుల రెగ్యులర్ . ఇంత వ్యవస్థ ఉండి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడానికి ఆరు నెలలు ఆగాల్సిరావడం ప్రధాన లోపం. పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేసి సర్పంచుల అధికారాలకు కత్తెర వేసి న్యాయస్థానంలో వెనక్కి తీసుకుంది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు పక్కదోవ పట్టించడం గ్రామాల అభివృద్ధి కి బాగా నష్టం. వాలంటీర్లు: పింఛన్లు ఇంటింటికీ పంచడానికి ఉపయోగం మిగతా పెద్దగా ఉపయోగం లేదు అంతమంది అవసరం లేదు పార్టీకి వీరి వలన ఉపయోగం కానీ వీరికి పార్టీ వలన ఉపయోగం లేదు. 2 లక్షల మంది యువత కేవలం 5 వేలు వేతనంతో ఎదుగుబొదుగు లేక నష్టపోయింది. రైతు భరోసా కేంద్రాలు: రైతులకు కొంత లబ్ధి కొంత ఉంది కానీ ప్రచారం చేసినంత లేదు. ఆర్భాటం జాస్తి. ధాన్యం కొనుగోలు డబ్బు సకాలంలో ఇవ్వకపోవడం మైనస్. భూ హక్కు భూ రక్ష: 1.26 కోట్ల హెక్టార్లలో రీ సర్వే లక్ష్యం ఆ మేరకు వేగంగా కదలడం లేదు. ప్రధాన లక్ష్యాల్లో ఒకటి అయిన ప్రభుత్వపరం అయిన భూముల వివరాలు లేవు. న్యాయస్థానం ఆశ్రయించే అవకాశం లేకపోవడం వలన భూ యజమానులకు భారీ ప్రమాదం పొంచి ఉంది జిల్లాల పెంపు: ఇచ్చిన మాట ప్రకారం పెంచారు. అయితే వివాదాలు ఎక్కువ అవడంతో ఆశించిన సానుకూలత లేదు. ఓవైపు రాష్ట్ర అంశంలో పరిపాలన వికేంద్రీకరణ అని ప్రచారం చేస్తూ, జిల్లాల అంశంలో ఒకే చోట కార్యాలయాలు అన్నీ ఉండేలా, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలు అనేది ద్వంద్వ వైఖరి. కనీసం భవనాలు కూడా నిర్మాణాలు కూడా లేవు. టిడ్కో ఇళ్ళు : ప్రస్తుతం ఇచ్చింది 40 వేలు. ఇవ్వాల్సింది 2.20 లక్షలు. రూపాయికి అన్నారు. ఏమైందో తెలియదు. ఓటిఎస్ , లే అవుట్ ఒ క్రమబద్ధీకరణ: ఈ మూడూ డిజాస్టర్ విధానాలు అయ్యాయి. జగన్ పై జనానికి విశ్వసనీయత కొరవడటమే వైఫల్యాలనికి కారణం. మోటార్లకు మీటర్లు: రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల రైతుల మోటార్లకు మీటర్లు లక్ష్యం. రైతులు ముందు బిల్లు చెల్లించాలి. ఆ తర్వాత ప్రభుత్వం రైతులకు ఇస్తుంది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి నిధులు సర్దుబాటు కావడం లేదు. మరి రైతులకు బిల్లులు చెల్లింపులు అంటే కష్టమే. విద్యా దీవెన: ఫీజు రీయింబర్స్మెంట్ పాతది. అయినా ప్రచారం ఘనం. చెల్లించే విధానం భిన్నం. ఓట్ల కోసం విద్యాసంస్థలకు సిబ్బందికి నరకయాతన విధానం. మళ్ళీ జగన్ వస్తే సగం విద్యాసంస్థలు మూతపడతాయి. బయోమెట్రిక్: మొదట్లో ఉపాధ్యాయులకు మాత్రమే అని అనుకున్నా, ఆ తర్వాత అన్ని శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఫేస్ యాప్ ద్వారా హాజరు. జగన్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయం అభినందించక తప్పదు. సుపరిపాలన: కక్ష సాధింపు ప్రత్యర్థి పై కేసులు ఆర్థిక మూలాలను దెబ్బతీయడం విధ్వంసవికేంద్రీకరణ ఇలా అర్థం మార్చారు

### 2. వ్యక్తిగత లబ్ధి అంశాలు

**గృహ నిర్మాణం:** లక్ష్యం బారెడు చేరుకుంది బెత్తెడు. పాతిక శాతం పూర్తి అవలేదు. కేంద్రం ఇచ్చే డబ్బును సర్దుబాటు చేసి మీరే కట్టుకోండి అంటూ పురమాయించారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం కూడా ఇవ్వరు. మెడికల్ కాలేజీలు: లక్ష్యం 17 పూర్తి 5 అందులో మూడు పాతవి అప్గ్రేడ్ చేసినవి. అందులో సగం సీట్లు పేద మధ్యతరగతి వారు భరించేలా లేవు. ప్రచారానికి మాత్రమే బాగుంటుంది. ఉద్యోగుల రెగ్యులర్: రాష్ట్రవ్యాప్తంగా 36 శాఖల్లో ఉన్న 60 వేల మంది ఉద్యోగుల్లో 10 వేల మందికి రెగ్యులర్. 2.6 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఊసే లేదు జీతాల పెంపు కూడా అంతంతమాత్రంగానే. ఏటా ఉద్యోగ కేలండర్: గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమంది ఆశావహులు ఉండే ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ లేదు. ప్రైవేటు లో కూడా ఉద్యోగ అవకాశాలు తక్కువ. మొత్తంగా యువత భారీగా నష్టపోయినట్లే అనుకోవాలి. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు: మొదట్లో 80 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు అని ప్రకటించినా, ఆ తర్వాత అవి 13 కి చేరాయి. వాటిలో కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నవి కేవలం 3.

మండలానికి ఒక మహిళ ఇంటర్ కళాశాల జీవో ఇచ్చారు. లెక్చరర్ల నియామకాలు చేపట్టలేదు. అడ్మిషన్లు లేక అగచాట్లు పడుతున్నారు. నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక నైపుణ్య శిక్షణ కేంద్రం. ఇవి కేవలం మాటలకు పరిమితం. లక్ష్యానికి ఆమడ దూరంలో ఉన్నాయి.

### 3. రాష్ట్ర ప్రయోజన అంశాలు

హెూదా విభజన హామీలు పోలవరం: చేతులు ఎత్తేశారు. గత ఎన్నికల ముందు ఇవే ప్రధాన అంశాలుగా మేధావులు విరుచుకుపడ్డారు. ఇప్పుడు మౌనం వహించారు రోడ్డు మ్యాప్ రయ్ రయ్ ఇలా ఐదేళ్ళుగా కామెడీ అయినా, కేంద్ర పరిధిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణం ఎక్కువగా ఉండటం వలన కొంత కలిసొచ్చింది. రైల్వే సహా కేంద్ర రాష్ట్ర ఉమ్మడి ప్రాజెక్టుల్లో రాష్ట్ర వాటా ఇవ్వలేదు. చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. జిల్లాకో విమానాశ్రయం ఒక కామెడీ. ఓర్వకల్లు కూడా బాబు హయాంలో ఎక్కువగా పూర్తి అయింది కాబట్టి అదొక్కటే ప్రారంభోత్సవం చేసి మమ అనిపించారు. ప్రైవేటు ఉపాధి కల్పనకు అవకాశం ఉన్న పరిశ్రమల అంశంలో జగన్ సర్కార్ వైఫల్యం బాగా కనపడుతుంది. రైతు ప్రభుత్వం అని ప్రచారం చేసినా , జల ప్రాజెక్టుల నిర్మాణంలో పురోగతి అంతంత మాత్రమే. ఇప్పటికి ప్రారంభించినవి కేవలం 5 అయితే రైతు భరోసా కింద చెప్పింది 13500. ఇచ్చింది 7500. సూక్ష్మ సేద్యం ప్రకృతి వ్యవసాయంలో ప్రోత్సాహకాలు కూడా అంతంత్రమాత్రంగానే. ఇక ప్రధానమైనది "మూడు రాజధానులు" ప్రాంతీయ చిచ్చు ద్వారా లబ్ది పొందే ప్రయత్నం చేసినా విఫలం.

# అప్పుడు ఎగబడి ఓటేశారుగా.. ఇప్పుడేమైంది?

పట్టిసీమ కట్టిన వారికి కృష్ణా గుంటూరు రెండు జిల్లాల్లో కలిపి ఘనంగా నాలుగు సీట్లు అల్లా ఇచ్చారు.. నేడు పొలాలు ఎండబెట్టి నెర్రలు కొట్టిస్తున్న పాలకుడు పాలన యమా రంజుగా వుందా? అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తే, దాని పరిధిలో రెండు సీట్లు కూడా వైసీపీ నే గెలిపించారు..నేడు పిచ్చి మొక్కలు మొలిపించిన పాలకుడు పాలన తృప్తిగా వుందా? మొబైల్ క్లస్టర్..అపోలో టైర్స్.. IIT..IISAR.. ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్





ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తే ,చిత్తూరు జిల్లాలో ఒక్క సీట్. అదీ కుప్పం లో బాబు గారిని మాత్రం గెలిపించారు. నేటి దోపిడీ చూస్తే అమోఘంగా వుందా? గొల్లాపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి కియా కార్ల కంపెనీ ఏర్పాటు చేసి..సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి..90 సబ్సిడీకి డ్రిప్పరికరాలు ఇస్తే, అనంతపూర్ జిల్లాలో 2 సీట్లు మాత్రం గెలిపించారు. నేడు ఎండుతున్న పంటలకు బిందెలతో నీళ్ళు పోసుకుంటున్న అప్పుడు అయినా జరిగిన పొరపాటు రియలైజ్ అయ్యారా? మెగా సోలార్ ప్లాంట్..సీడ్ పార్క్ ఏర్పాటు..జైరాజ్ స్టీల్..ఓర్వకల్లు airport.. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే, కర్నూలు జిల్లాలో ఒక్కటి అంటే ఒక్క సీటు కూడా గెలిపించ లేదు..నేటి పాలన బాగా తృప్తిగా వుందా? పట్టుబట్టి పులివెందులకు కూడా నీరు ఇస్తే , ఆ కడప జిల్లాలో కూడా ఒక్కటి అంటే ఒక్క సీటు కూడా గెలిపించాలని అనుకోలేదు.. మరి నేటి పాలన ఆమోదయోగ్యం గా వుందా? వాస్తవంగా పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరక్కపోయినా.. పట్టుబట్టి 4 స్థానాలలో గెలిపించిన ప్రకాశం ఈసారి మరింత మెరుగైన సంఖ్య నమోదు అవ్వాలి. ఇక నెల్లూరు



సరేసరి..సిటీలో జరిగిన అభివృద్ధి. నెల్లూరు సిటీలో జరిగిన అభివృద్ధి కళ్ళ ముందే వున్నా, ఒక్క సీటు కూడా గెలిపించని వారికి నేటి పాలన ఎంత సవ్యంగా వుందో? ఇలాగే పశ్చిమ.. తూర్పు గోదా వరి జిల్లాలు.. విశాఖ..విజయనగరం.. కాకుళం..ఏ ఒక్క జిల్లా అతీతం కాదు. ఇప్పటికైనా ఆనాటి ప్రభుత్వ పాలన.. నాడు అందుబాటులో వున్న నాయకత్వం.. పాలనలో పారదర్శకత.. అధికార వ్యవస్థలో జవాబు దారి తనం.. నేటి పాలనలో నిర్బంధం..అవినీతి..కళ్ళ ముందే కనిపిస్తుంది.. పోల్చి చూడండి.. సరైన నిర్ణయం తీసుకోండి.. ఇది మీ భవిష్యత్తు మీ బిడ్డల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయం.. రాష్ట్ర భవిష్యత్తు కి సంబంధించిన నిర్ణయం.. ఇప్పటికి జరిగిన నష్టం చాలు.. ఇంకో చారిత్రక తప్పు చేయవద్దు..



**- రాజేష్ అప్పసాని**

# ఆయనో రాజకీయ శిఖరం

తప్పటం లేదు..

బాబు మానసికంగా అత్యంత ధైర్యవంతుడు

ఈయన క్లిష్ట సమయంలో ఒక సామాన్య కార్యకర్తగాను నిర్ణయకర్త గాను వ్యవహరించ గల నేర్పరి.

డార్విన్ సిద్ధాంతమైన మనుగడకోసం పోరాటం, తన ప్రస్థానంలో కూడా తప్పదని ఒక మెట్టుదిగిన సర్దుబాటు మనస్తత్వం కలవాడు.

సామాన్య ప్రజలను ఆకట్టుకొనేంత మాటలమాంత్రికుడు కాదు. ఆ గారడీ ఆయనకు రాదు.

ఎందుకంటే ఈయన చేతలమనిషి

ఈయన ఎవరిని కించ పరచరు..కానీ ప్రస్తుత రాజకీయాల్లో ఇదే జగన్ దిశా నిర్దేశమవటం వలన కొంత ఆబాటలో ప్రయాణిస్తున్నారే కానీ తనని కించ పరిచిన వాళ్ళని కూడా జాలిగా, కాలానికి వదిలేసే వ్యక్తి ఆయన.

ఈయన పిరికి వాడు కాదు.కానీ కొద్ది భయస్తుడు, అదీ బహుశా అలిపిరి సంఘటన కొంత నేర్పించిందేమో ! స్వతహాగా. ఈయన దమ్మున్నవాడుా.


కృష్ణ భగవానుడు చెప్పినట్టు

మరణం శరీరానికే గానీ ఆత్మకు కాదు అన్నట్టు , ఇంతటి స్థితప్రజ్ఞుడిని బాహ్యప్రపంచల్లో నడిచే క్షుద్రశక్తులు , భూతవైద్యాలు ఆయన ఆత్మని తాకవు. శరీరానికే తాకేది

ఏ అవమానాలు.. ఏ హేళనలు ఏ వ్యక్తిత్వహననాలు ఈయన్ని ఏమీ చేయలేవు.చేయవు తాకను కూడా తాకలేవు. ఈయన తెలుగు దేశం జండా పట్టినప్పటి నుంచి ఒకే ఎజెండా

అదే ప్రజల ఎజెండా..

మిగతావన్ని ఆయన ముందు బలాదూర్. తలవంచాల్సిందే!కాలానికో,ఖర్మానీకో దొరికిపోయి.. 40 ఏళ్ల నుంచీ ఎంతోమందికి అర్థం కాని ఈయనజగన్ పుణ్యమా అని అన్ని వర్గాల ప్రజలకు (క్లాస్ కి మాస్ కి ) ఐదేళ్ల నుంచీ పెద్దబాలశిక్షలా .. ఆక్స్ఫర్డ్ నిఘంటువు లా అందరికీ అర్థమవుతున్నారు. థ్యాంక్యూ జగన్ (కేవలం ఇతని తొందరపాటు చేష్టే చాలా మందిని ఫేమస్ చేసింది). ఒక్కసారి ఆయన్ని కలసి అర్థం చేసుకునే దిశగా మాట్లాడితే ఆయన ఏంటో అర్థం అవుతారు. ఆయన ఒక నిబ్బరం..నిశ్చలం



తామరాకు మీది నీటి బొట్టు ప్రతి వాళ్ళకీ వాళ్ల నడవడికను బట్టి ఏదొక ప్రత్యేక పదం సూట్ అవుతుంది.

ఈ రాజకీయ ఎవరెస్టు శిఖరానికి సరిపడే పదం నా స్ఫురణకు అందటం లేదూమీకు తెలిస్తే చెప్పండి.

ఆ పదం మనల్నీ మన వ్యక్తిత్వాన్ని కూడా బయటేస్తుంది. మరవకండి మిత్రులారా!! యత్ భావం తత్ భవతి

**- శృతి**

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024

## వైసీపీ అసమర్ధ పాలనలో
# రాష్ట్రం అధోగతి పాలైంది

- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం
- సినీ నటుడు నారా రోహిత్



బాపట్ల,మహానాడు:

వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. మంగళవారం నాడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం బలుసుల పాలెం, మెట్టగౌడపాలెం, నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకిలో ఎన్డీయే కూటమికి మద్దతుగా నారా రోహిత్ ప్రచారం నిర్వహించారు.

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ అసమర్ద పాలనతో ఈ రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయింది. 2019లో మనం తప్పు చేసి ఒక రాక్షసుడిని సీఎంగా ఎన్నుకున్నాం. ఆ రాక్షసుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ మూడు పార్టీలు ముందుకొచ్చాయి. నాడు రావణాసురుడిని చంపడానికి లక్ష్మణుడు, హనుమంతుడు, వానర సైన్యం కలిసినట్లు నేడు వైసీపీ రాక్షస పాలనను అంతం చేయడానికి మూడు పార్టీలు కలిశాయి.

మే 13వ తేదీన ఓటు ద్వారా ఆ రాక్షసుడిని అంతమెందిద్దాం. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలి. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. రేపల్లె ప్రజల కష్ట, నష్టాల్లో తోడుండే నాయకుడు అనగాని సత్యప్రసాద్‌ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించండి.

# మోదీ జీ విశ్వ విజేత

- వైసీపీ ప్రభుత్వం అవినీతి లో కూరుకు పోయింది
- రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడు సి.పి.జోషి




విజయవాడ,మహానాడు:

2024 ఎన్నికల నేపథ్యంలో మోదీ రోడ్ షో విజయవాడలో జరుగుతుంది. పదేళ్ళలో మోదీ నేతృత్వంలో దేశానికి ఎంతో మంచి జరిగింది. 60 ఏళ్ళలో గత ప్రభుత్వాలు చేయలేకపోయిన అభివృద్ధి మోదీ పదేళ్ళలో చేసి చూపించారు దేశానికి జెండాను ఇచ్చిన నేల ఇది. మోదీ జీ విశ్వ విజేత ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అవినీతి లో కూరుకు పోయింది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పధం లో దూసుకు వెళుతుంది. విజయవాడ వెస్ట్‌లో బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సుజనా చౌదరి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.

ఈసారి మా కూటమి విజయం సాధిస్తుంది పాత్రికేయుల సమావేశంలో ముఖేష్, కిలారు దిలీప్, జయప్రకాష్,హీరేంద్ర, వాసిరెడ్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రలో గొప్ప సీఎం నువ్వేనయ్యా!

ఒక్క డిఏ ని ఇన్ని ముక్కలు చేసి ఇచ్చిన సీఎం నువ్వే నయ్యా

డి ఏ ఎరియర్స్ ఎప్పటికి (ఇప్పటికి) ఇవ్వని సీఎం నువ్వే నయ్యా

7 డిఏ లు ఆపిన సీఎం నువ్వేనయ్యా..

ఉద్యమం చేస్తే గానీ పిఆర్‌సి ఇవ్వని సీఎం నువ్వేనయ్యా..

ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ఇచ్చిన సీఎం నువ్వేనయ్యా

తగ్గిన ఫిట్‌మెంట్ ను ఎరియర్స్ నుండి తీసుకునే సీఎం నువ్వేనయ్యా..


ఉద్యోగులను గొప్పగా పిఆర్‌సి పేరుతో మోసం చేసిన సీఎం నువ్వేనయ్యాడాబాలో అద్దెకు ఉన్న ఉద్యోగులను పూరిపాకల్లోకి మార్చిన ఘనత నీదేనయ్యా

పీఎఫ్ డబ్బు తినేసిన సీఎం నువ్వేనయ్యా..

ఏపీజీఎల్ఐ డబ్బు తినేసిన సీఎం నువ్వేనయ్యా..

రిటైర్ అయిన ఉద్యోగికి డబ్బు ఇవ్వలేక ఏజ్ పెంచిన సీఎం నువ్వేనయ్యా..

పిఆర్‌సితో జీతం పెరుగుతుందనే అపోహను తుడిచేసిన సీఎం నువ్వేనయ్యా



ఉద్యోగులు నిన్ను ఎందుకు దూరంగా ఉంచకూడదో అర్థం చేసుకున్నారు.

నువ్వేంటో చూపించావ్

మరి మేము చూపించాల్సిన సమయం కోసం ఎదురుచూస్తూ..

- అల్లూరి (ఒక రాష్ట్ర పెన్షనర్)

# కేరళలో 50 వేల నకిలీ ఆధార్ కార్డులు

- 50 వేల మంది శరణార్థులకు నకిలీ ఆధార్ కార్డులు
- ఎలిటరీ ఇంటెలిజెన్స్ వెల్లడి



కేరళలో నకిలీ ఆధార్ కార్డులు కలకలం రేపుతున్నాయి. దాదాపు 50 వేల మంది శరణార్థులకు నకిలీ ఆధార్ కార్డులు కలిగి ఉన్నట్టు మిలిటరీ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. కేరళలో బంగ్లాదేశ్, లంక, మయన్మార్‌కు చెందిన 50 వేల మంది శరణార్థుల వద్ద నకిలీ ఆధార్ కార్డులు ఉన్నట్టు తన రిపోర్టులో పేర్కొంది. అస్సాం, బెంగాల్, కేరళలోని ఆధార్ సెంటర్లలో ఈ నకిలీ కార్డులను సృష్టిస్తున్నట్టు రిపోర్టులో తెలిపింది.

# జగన్ తన ఓటమిని తాను ముందుగానే అంగీకరించినట్టుగా ఉంది

- వైసీపీకి తొత్తుల్లా పనిచేస్తున్న సీఐలు, ఎస్సైలను వెంటనే బదిలీ చేయాలి
- ఈసీకి వర్ల ఫిర్యాదు




మంగళగిరి, మహానాడు:

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, పలువురు టీడీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను వెలగపూడి సచివాలయంలో ఆయన కార్యాలయంలో కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ....రేపు ప్రధాన మంత్రి పర్యటన విధుల్లో ఉన్న అధికారులకు మరొక రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించాలి సీఈవోను కోరాం. ఈ నెల 9 తేదీ ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు

వేమూరు నియోజవర్గంలో గతంలో టీడీపీ యువనేత బాలకోటిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టి పోలీసు కస్టడీలో వేధించిన వేమూరు సీఐ, నలుగురు ఎస్సైలపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది, ఆ కేసు దర్యాప్తులో ఉంది. ఇక్కడ టీడీపీ ఎలా గెలుస్తుందో చూస్తామంటూ ఆ పోలీసు అధికారులు అంటున్నారు. వారిని అక్కడ నుంచి వెంటనే బదిలీ చేయాలని కోరాం. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించారు. మరో వైపు గురజాల డీఎస్పీ, మాచర్ల సీఐ, కారంపూడి ఎస్సై, సీఐ వీళ్లు అసమర్ధ అధికారులు, వాళ్ల పై అధికారుల మాటలు సైతం లెక్క చేయకుండా స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి బానిసల్లా పనిచేస్తున్నారు. వీరిని బదిలీ చేయాలని కోరాం.

సజ్జల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మహిళా నేతల ఫోటోలు మార్ఫింగ్ చేసి వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీని వెనుక సీఎం జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ కుట్ర ఉంది. వీళ్లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరాం. వైసీపీ సోషల్ మీడియా బాధ్యులు సజ్జల భార్గవ్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి.

రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా సాగుతాయో లేదో అన్న జగన్ మాటలు వైసీపీ ఓటమిని అంగీకరిస్తున్నాయి. జగన్ బీద పలుకులు చూసి వైసీపీ ఓడినట్టేనని ఆ పార్టీ నేతలకు అర్థమైంది. జగన్ ఎన్నికలకు ముందే తన ఓటమిని అంగీకరించాడు. అదే జరుగుతుందని తదాస్తు అని వర్ల రామయ్య అన్నారు. జగన్‌కి చేతనైతే ప్రజాక్షేత్రంలో పోరాడాలి తప్ప దొడ్డి మార్గం, దొంగమార్గాలలో అధికారం కోసం ప్రయత్నాలు చేయెద్దని వర్ల రామయ్య హితవు పలికారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ నేతలు సయ్యధ్ రఫీ, మర్రెడ్డి నివాసరెడ్డి, బుచ్చిరాంప్రసాద్, బండారు వంశీ, కోడూరి అఖిల్ తదితరులున్నారు



# గ్రూప్ 1 పోస్టులన్నిటికి సమాన వేతనాలు ఉండాలి...

- పిఆర్‌సి కమిటీకి గ్రూప్ -1 అధికారుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, మహానాడు:

గ్రూప్ 1 నోటిఫికేషన్ ద్వారా నియామించబడే గ్రూప్ 1 పోస్టు ల వేతనాలలో 3 రకాల వ్యత్యాసాలు ఉన్నాయని వాటిని సవరిస్తూ గ్రూప్ 1 పోస్టులన్నిటికి సమాన వేతనాలు ఉండేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాలని తెలంగాణ గ్రూప్ 1 అధికారుల సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, హన్మంతు నాయక్ ఆధ్వర్యంలో గ్రూప్ 1 అధికారుల బృందం ఈ రోజు పి ఆర్ సి కమీషన్ చైర్మన్ శివ శంకర్, సభ్యులు రామయ్య ను కలిసి విజ్ఞప్తి చేసింది. అదే విధం గా గ్రూప్ 1 అధికారులతో తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఏర్పాటు, స్టేట్ సివిల్ సర్వీస్ గా గ్రూప్ 1 సర్వీస్ లోని పోస్టులను పరిగణించడం తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు గా గ్రూప్ 1 అధికారులను నియమించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయాలని పిఆర్‌సి కమిషన్‌ను కోరారు.

# రఘువీర్‌రెడ్డికి జై కొట్టిన బీఆర్ఎస్ నేతలు

- బిఆర్ఎస్ పార్టీకి పలువురు నాయకులు రాజీనామా

మిర్యాలగూడ,మహానాడు:

బిఆర్ఎస్ పార్టీకి వేములపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయునున్నట్లు పేర్కొన్నారు.

టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినవారిలో వేములపల్లి జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఇరుగుదిండ్ల పద్మ గోవిందు, మాజీ సర్పంచులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, అంకెపాక రాజు, పిఏసిఎస్ డైరెక్టర్లు గొట్టే సైదులు, బంటు నాగమ్మ సైదులు, కోడిరెక్క శంభులింగం, చింతకాయల వీరేందర్, నిడుకొండ రామచంద్ర(చందు), వంగూరి వెంకటయ్య, ఇరుగుదిండ్ల రాజు తదితరులు ఉన్నారు.








# ఖైరతాబాద్‌లో పద్మారావు పర్యటనకు అనూహ్య స్పందన

హైదరాబాద్, మహానాడు:

బీ.ఆర్.ఎస్. పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సాయంత్రం ఖైరతాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్, సాయినగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. వివిధ బస్తీల్లో పద్మారావు గౌడ్ కు స్థానికులు బ్రహ్మరధం పట్టి తమ మద్దతును ప్రకటించారు.

ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ జంట నగరాలలోని అన్ని ప్రాంతాలతో తనకు సంబంధాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల సమస్యల పట్ల అవగాహన ఉందని తెలిపారు. సీతాఫల్మండి లోని తన కార్యాలయం ద్వారా గతంలో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా వివిధ నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానని తెలిపారు. విలువల ఆధారిత రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నానని తెలిపారు. నిరంతరం ప్రజలతో అనుబంధం కలిగి ఉంటానని, ఎంపీ గా తనకు అవకాశం కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. నేతలు ఎం.ఎం. నివాస్, మన్నే గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 09, మే 2024

# బాచుపల్లి ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా


- మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

బాచుపల్లి, మహానాడు:

బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న గోడ కూలి ఏడుగురు చనిపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



ఘటనపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుండపోత వర్షంతో ఒక్కసారిగా గోడ కూలిందని, భవనానికి పక్కనే ఉన్న సెంట్రింగ్ పనిచేసే కార్మికుల్లో ఏడుగురు మృతిచెందగా మరో నలుగురికి గాయాలయ్యాయని



వివరించారు. చనిపోయిన వారు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించామని, మృతుల్లో నాలుగేళ్ల బాబు, ఒక మహిళ, నలుగురు పురుషులు ఉన్నట్లు వివరించారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యచికిత్స అందించాలని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కూటమి గెలుపుతో స్థానిక సంస్థలకు అధికారాలు

- పీఆర్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్
- శ్రీకాకుళం అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

కాకుళం, మహానాడు:

ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ బుధవారం శ్రీకాకుళం కూటమి అభ్యర్థి గుండు శంకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కూటమి అధి కారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు పునరుద్ధరిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధు లకు గౌరవ వేతనం పెంచుతామని మేనిఫెస్టోలో చెప్పినందున 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో కూటమిని గెలిపించాలని కోరారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గుండు శంకరరావును కాకుళం అభ్యర్థిగా, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి కలిశెట్టి అప్పల నాయుడును విజయనగరం ఎంపీ అభ్యర్థిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దగ్గుబాటి ప్రసాద్‌ను అనంతపురం అసెంబ్లీ



అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణ నాయుడు, జిల్లా అధ్యక్షులు భానోజీనాయుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు రౌతు నివాస్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు గెలుపు కోసం కృషిచేస్తాం

- సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు వెల్లడి
- తెలుగుదేశానికి మద్దతు ప్రకటన

మంగళగిరి:

సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు బుధవారం తెలుగుదేశానికి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు టీడపీఈ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బుధవారం కలిసి మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా బోర్డు ప్రెసిడెంట్ రాషిద్ షరీఫ్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీకి మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. సెక్యులరిజా నికి చంద్రబాబు ఐకాన్‌గా నిలిచారని ప్రశంసించారు. మత సామర్యాన్ని కాపాడటంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ప్రజా రాజధానిగా అమరావతి నిర్మాణంతోనే అన్ని వర్గాలు అభివృద్ధికి సాధ్యమ న్నారు. 2024 టీడీపీ మేనిఫెస్టో మైనారిటీ వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని ఈ సందర్భంగా చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. లాల్‌జాన్ బాషా వంటి నాయకులను రాజ్యసభకు పంపించింది తెలుగుదేశం పార్టీనే అని గుర్తు చేసుకున్నారు. దక్షిణ భారతదేశంలో ముఫ్తీలు, ఉలేమాలు, మత పెద్దలు వంటి వారితో సౌత్ ఇండియన్



ముస్లిం పర్సనల్ లా బోర్డుకు సత్సంబంధాలున్నాయని తెలి పారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు మా ఆర్గన్మెజేషన్ ద్వారా శాయశక్తులా కృషి చేస్తామని వివరించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ముస్లింలు ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీ కూటమికి ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు.

# మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దటమే లోకేష్ సంకల్పం

- మీ బిడ్డలా ఆదరించండి...అభివృద్ధి చేసి చూపిస్తాడు
- జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధి శూన్యం
- ఎన్టీఆర్ మనవడు గారపాటి నివాస్

తాడేపల్లి:

మంగళగిరిని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దటమే లోకేష్ సంకల్పమని, గెలిపిస్తే రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడని ఎన్టీఆర్ మనవడు గారపాటి నివాస్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణం పొలకంపాడులో నారా లోకేష్ కుటుంబ సభ్యులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా గారపాటి నివాస్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎవరితో మాట్లాడిన నారా లోకేష్‌కే ఓటు వేస్తామని చెబు తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచకపాలనతో ప్రజలు విసుగెత్తిపో యారని విమర్శించారు.

రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, చంద్రబాబు హయాంలో 73 శాతం శాతం పూర్తి చేసిన పోలవరం పనులను నిలిపేశారని మండిపడ్డారు. నియోజకవర్గంలో 29 సంక్షేమ కార్యక్రమాలతో పేదలను ఆదుకుంటున్న నారా లోకేష్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, నందమూరి దీపిక, కంఠమనేని నివాస్ ప్రసాద్, డి.కవిత ప్రసాద్, డి.ప్రసాద్, గౌరినేని చంద్ర, గౌరినేని శాంతి, వల్లూరిపల్లి దుర్గాప్రసాద్, వల్లూరిపల్లి శారద పాల్గొన్నారు.

# టీడీపీలోకి శైలం దేవస్థానం చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి

మహానాడు:

ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. వైసీపీకి బిగ్ షాక్. శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి టీడీపీలో చేరారు. బుధవారం చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో తనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని భావించిన చక్రపాణి రెడ్డి టీడీపీలో చేరారు.



# నరేంద్ర మోదీ అంటే దమ్ము, ధైర్యం, భరోసా!

- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్
- విధ్వంసక పాలనలో 30ఏళ్లు వెనక్కి వెళ్లిన ఏపీ
- సీమను అభివృద్ధి బాటపట్టించిన విజనరీ చంద్రబాబు
- మిషన్ రాయలసీమతో సీమప్రజల కష్టాలు తీర్చాలి
- కలికిరి సభలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్

పీలేరు (కలికిరి):

ప్రపంచంలోనే పవర్ ఫుల్ లీడర్ మన నరేంద్ర మోదీజీ... కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఉంటేనే దేశానికి మేలు జరుగుతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గం కలికిరిలో జరిగిన ఎన్నికల ప్రచారసభకు ప్రధాని మోదీతో కలిసి యువనేత హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీజీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించిన లోకేష్... మంగళగిరి శాలువాతో ప్రధానిని సత్కరించారు.

అనంతరం సభనుద్దేశించి నారా లోకేష్ మాట్లాడుతూ... గత పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో మనం చూసాం. మోదీ మాటలో దమ్ముంటుంది. మోదీ నడక లో ధైర్యం ఉంటుంది. మోదీ ఉంటే దేశానికి భరోసా ఉంటుంది. మోదీ ఉంటే 100 పర్సెంట్ మేడ్ ఇన్ ఇండియా. మోదీ నుండి రెండు విషయాలు ఆదర్శంగా తీసుకున్నాను.మొదటిది మోదీకి తల్లి హీరాబెన్ మోదీ అంటే ప్రేమ. రెండోవది మోదీకి భారతదేశం అంటే భక్తి. సంపద ఎలా సృష్టించాలో మోదీకి తెలుసు.

ఆ సంపద ద్వారా పిరమిడ్ దిగువన ఉన్న వ్యక్తులను శక్తివంతం చేయాలో కూడా ఆయనకు తెలుసు. ఒకప్పుడు విదేశాలు వెళితే ఇండియా నుండి వచ్చాం అని చెప్పుకోవాలి. ఇప్పుడు మన కేరాఫ్ అడ్రెస్స్ మారింది... నరేంద్ర మోదీ పేరు చెబితే చాలు. సౌత్ , నార్త్ , ఈస్ట్ , వెస్ట్ అందరూ అంటుంది ఒకటే నమో గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్.

## రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్

పౌరుషాల గడ్డ, రత్నాలసీమ రాయలసీమ. సీమకు నీరిస్తే బంగారం పండిస్తారు. తెలుగు గంగ ద్వారా సీమ కు నీరు ఇచ్చి కరువు ప్రాంతంలో బంగారం పండేలా చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు. 2019 ఎన్నికల్లో రాయలసీమ బిడ్డని అనగానే నమ్మి ప్రజలు మోసపోయారు. అతను రాయలసీమకు క్యాన్సర్ గడ్డ లా తయారు అయ్యాడు. జగన్ విధ్వంసక పాలనలో రాయలసీమ 30 ఏళ్లు వెనక్కి పోయింది.

ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. టిడిపి 2014- 19 వరకూ చేసిన ఖర్చులో 10 శాతం కూడా సాగునీటి ప్రాజెక్టుల పైన చేయలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా, ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య, పింఛా డ్యాంలు కొట్టుకుపోయాయి. 38 మంది చనిపోయారు. బాధితులకు కనీసం ఇళ్లు




కట్టించలేని చెత్త ప్రభుత్వం ఇది. కడప ఉక్కు ఫ్యాక్టరీ కి రెండు సార్లు శంకుస్థాపన చేసాడు కానీ ఒక్క ఇటుక పెట్టలేదు. రాయలసీమ రైతులకు వరంగా ఉన్న డ్రిప్ ఇరిగేషన్ ని చంపేసాడు.

అందుకే ఆయన కడప బిడ్డ కాదు కడపకు పట్టిన క్యాన్సర్ గడ్డ. సీమలో పరిస్థితులు చక్కదిద్దడానికి ప్రజాగళం ఏర్పడింది.



పొత్తు కోసం త్యాగం చేసింది పవన్ అన్న. నాకు పదవులు ముఖ్యం కాదు రాష్ట్రం, ప్రజలు ముఖ్యం అని ఓపెన్ గా చెప్పే దమ్మున్న నేత మన పవన్ అన్న. సంక్షేమం - అభివృద్ధి జోడెద్దుల బండిలా ముందుకు తీసుకువెళతాం. కూటమి అభ్యర్థులను గెలిపించండి.

## సీమలో కార్లపంట పండించిన విజనరీ చంద్రబాబు

వికసిత్ భారత్ నరేంద్ర మోదీ కల- వికసిత్ రాయలసీమ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కల. 2014 లో రాష్ట్ర విభజన, కట్టుబట్టలతో మన ప్రయాణం మొదలైంది. చంద్రబాబుకు ఉన్న అనుభవం, విజన్ వలన రాయలసీమని అభివృద్ధి బాట పట్టించారు. కొంతమంది ఫ్యాక్షన్ నాయకులు సీమ గడ్డ పై రక్తం పారిస్తే చంద్రబాబు నీళ్లు పారించారు. 5 ఏళ్ల లో సీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ఖర్చు చేసింది ఎంతో తెలుసా? 1 2వేల కోట్లు.

ప్రతి ఇంటికి కుళాయి ద్వారా త్రాగునీరు ఇవ్వాలని రూ.22 వేల కోట్లతో వాటర్ గ్రిడ్ పథకాన్ని రూపొందించాం. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫ్యాక్స్కాన్ , టిసిఎల్ , డిక్సన్ లాంటి ఎన్నో ఎలెక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చాం. కరువు జిల్లా అనంతపూర్ లో కియా కార్లు పండించారు విజనరీ లీడర్ చంద్రబాబు. కర్నూలు కి ఎయిర్ పోర్ట్, జైన్ ఇరిగేషన్, మెగా సీడ్ పార్క్, మెగా సోలార్ పార్క్ లాంటి ఎన్నో కంపెనీలు తీసుకొచ్చాం. పులివెందులకు నీరు ఇచ్చిన లీడర్ మన సిబిఎన్. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ అందించింది చంద్రబాబు.

నరేంద్ర మోదీ సహకారంతో నేను పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల రూపు రేఖలు మార్చే అదృష్టం నాకు వచ్చింది. నేను 2018లో పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు మీ ద్వారా ప్రేరణ పొంది రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసిరోడ్లు నిర్మించాను. 10లక్షల పంటకుంటలు తవ్వించా, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాను. మీరు అందించిన సహాయ, సహకారాలకు కృతజ్ఞతలు.

## మిషన్ రాయలసీమకు సహకారం అందించండి

నేను రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసినపుడు ఎక్కువ సమయం రాయలసీమలో గడిపి అక్కడి ప్రజల కష్టాలు ప్రత్య క్షంగా చూశాను. రాబోయే మన ప్రభుత్వం సీమపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సీమ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి మేము మిషన్ రాయలసీమను రూపొందించాం. రాయలసీమను ప్రపంచానికి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. ఇందుకు పంట ఆధారిత పరిశోధన కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయాల్సి ఉంది.

రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. రైతులను ఆదుకోవడానికి గతంలో డ్రిప్ ఇరిగేషన్ పై ఇచ్చిన 90శాతం సబ్సిడీని కొనసాగించాల్సి ఉంది. ఇప్పటికే విజయవంతమైన డెయిరీ సెక్టార్‌పై కూడా మేము ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించాం. మీరు ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించాలనుకుంటున్నాం. మీ మేక్ ఇన్ ఇండియా విజన్‌లో కూడా మేము ముఖ్యమైన పాత్ర పోషించాలనుకుంటున్నాం.

మేము రాయలసీమను ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ ఆఫ్ ఇండియాగా మార్చాలనుకుంటున్నాం. మీ ఖేలో ఇండియా విజన్‌లో భాగంగా కడపను ఆంధ్రప్రదేశ్ క్రీడా రాజధానిగా మార్చాలనుకుంటున్నాం. మీరు ఎల్లప్పుడూ దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నారు, అందుకు రాయలసీమ అద్భుతమైన అవకాశాలున్న ప్రాంతం. మేము టెంపుల్, టైగర్ ఎకో టూరిజాన్ని ప్రోత్సహించాలనుకుంటున్నాం. ఇందుకు మీ వంతు సహాయ,సహకారాలను అందించాలని కోరుతున్నాను. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్... అబ్కీ బార్ 400 పార్. దేశవ్యాప్తంగా 400 సీట్లను అధిగమించాలన్న మీ లక్ష్యంలో ఏపి ప్రజలు భాగస్వాములవుతారని యువనేత లోకేష్ అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 09, మే 2024

# జగ్గయ్యపేటలో తాతయ్య ప్రచారం



**జగ్గయ్యపేట:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో 8వ వార్డు పరిధిలోని తొర్రగుంటపాలెం 70వ బూత్ ప్రాంతం, జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్డులో టీడీపీ అభ్యర్థి రాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందా లంటే టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్‌లో
# అంబటి అనుచరుల వీరంగం

- వైసీపీకే ఓటు వేయాలని వయోవృద్ధుడికి బెదిరింపులు
- లేదంటే బయటకు లాగి తంతామని హెచ్చరికలు
- అధికారుల బృందం కళ్లెదుటే దౌర్జన్యం
- ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలపై మారణాయుధాలతో దాడి
- ఐదుగురికి గాయాలు..ఇద్దరి పరిస్థితి విషమం
- ముప్పాళ్ల మండలం మాదలలో ఘటన

**సత్తెనపల్లి:** పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలంలోని మాదల గ్రామంలో అంబటి రాంబాబు అనుచరులు, వైసీపీ కార్యకర్తలు బరి తెగించారు. హోమ్ ఓటింగ్ జరుగుతున్న ఇంట్లోకి



చొరబడి ఓటు వేస్తున్న వయోవృద్ధుడిపై మీ ఇష్టం వచ్చినట్లు కాదు.. మేము చెప్పినట్లు ఓటు వేయాలంటూ అధికారుల బృందం ముందే దౌర్జన్యానికి ది. ఈ అరాచకం ఏంటని ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై మారణాయు



ధాలతో దాడి చేశారు. రెడ్డి సామాజికవర్గం, ముస్లిం సామాజిక వర్గం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఏకమై మూకుమ్మడిగా టీడీపీ మద్దతుదారుల ఇళ్లపైకి రాళ్లు వేశారు. పోలీసులు ఆపుతున్నా వారిని నెట్టుకుంటూ కర్రలు, రాళ్లు, మారణాయుధాలతో ఐదుగురు టీడీపీ మద్దతుదారులపై దాడి చేశారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. హోమ్ ఓటింగ్‌లో వైసీపీ నాయకుల దౌర్జన్యంపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు.

### కన్నా లక్ష్మీనారాయణ పరామర్శ

అంబటి రాంబాబు అనుచరుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ మూకల దాడిని ఖండిరచారు. ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను, ఎన్నికల కమిషన్‌ను కోరారు.

# గజదొంగ జగన్‌ను తరిమికొట్టాలి

- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- బృగుబండలో ఎన్నికల ప్రచారం

**సత్తెనపల్లి:** సత్తెనపల్లి రూరల్ మండలం బృగుబండ గ్రామంలో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ బుధవారం న్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి కృష్ణదేవరాయలు సతీమణి మేఘన కూడా పాల్గొన్నారు. జగన్ అనే గజదొంగను తరిమికొట్టడానికి జనం చేతిలో ఆయుధం ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. బీసీ వర్గాలకు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, పథకాలను రద్దు చేశావు. మైనారిటీల కోసం అమలు చేసిన పథకాలను ఎత్తి వేశావు. పరిశ్రమలను తరిమేసి నిరుద్యోగ యువశక్తిని నిర్వీర్యం చేశారు. చేసిన వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయకుండా 98 శాతం అమలు చేశానని అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నావు. చంద్రబాబు కట్టించిన లక్షలాది టిడ్కో ఇళ్లను వారికి ఇవ్వకుండా పాడు పెడుతూ కోట్లాది ప్రజల ఆస్తిని నాశనం చేశావు. కూటమి తుఫాన్ తాకిడికి ఫ్యాన్ కొట్టుకు పోవడం ఖాయమన్నారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దలైలామాకు పీవీ మెమోరియల్ అవార్డ్

**హైదరాబాద్:** దివంగత భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక పి.వి.నర సింహారావు మెమోరియల్ అవార్డును ప్రపంచ శాంతి దూత దలైలామాకు అందజేశారు. ధర్మశాలలోని దలైలామా నివా సంలో బుధవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. పీవీ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆల్ ఇండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ మణీందర్‌జీత్ సింగ్ బిట్టా, పీవీ మనవడు పి.వి.ఆర్. కశ్యప్, హైదరాబాద్‌కు చెందిన సివిల్ సర్వీసెస్ ర్యాంకర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత మల్లవరపు, పీవీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. దివంగత పీవీ స్మారక అవార్డును అందుకుంటు న్నందుకు దలైలామా హర్షం వ్యక్తం చేశారు. శాంతి ద్వారానే ప్రపంచం మనుగడ సాగించగలదని, పీవీ ప్రపంచ శాంతి కోసం చేసిన సేవలను ఆయన కొనియాడారు. పీవీఆర్ కశ్యప్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును గతంలో సబర్మతి ఆశ్రమం, రతన్ టాటాకు ఇవ్వడం జరిగిందని, మూడోసారి దల్కైలామాకు ఇచ్చినట్లు తెలిపారు.




# గొట్టిపాటి లక్ష్మి కోసం ఎన్‌ఆర్‌ఐల ప్రచారం

**దర్శి, మహానాడు:** దర్శి మండలం మారెడ్డిపల్లి, చందలూరు, పులిమివారిపల్లి, బట్టువారిపల్లి, చందలూరు ఎస్సీ కాలనీ, లింగన పాలెం, తుమ్మెదలపాడు గ్రామాలలో దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు రావాలి మా యువతకు భరోసా కావాలి అన్న నినాదంతో రూపొందించిన టీడీపీ ఎన్‌ఆర్‌ఐ విభాగం పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి. రమేష్ పాల్గొన్నారు. యూఎస్, యూకే నుంచి బాబు గెలుపు కోసం మా భవిష్యత్ కోసం ఎన్నికల ప్రచారానికి వచ్చామని, దర్శిలో గొట్టిపాటి లక్ష్మి గెలుపు లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు నమ్మకం కలిగించిన ఒక డాక్టర్‌గా, తమ ఇంటి ఆడబిడ్డగా ప్రజలు టీడీపీ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని చంద్రబాబు ఇచ్చిన మాట ప్రజల్లో నమ్మకాన్ని కలిగించిందని, సైకిల్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి ప్రచారంలో పాల్గొన్న ఎన్‌ఆర్‌ఐలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రామాల్లో జి.వి.ఆంజనేయులు ప్రచారం

**వినుకొండ:** బొల్లాపల్లి మండలం వడ్డెంగుంట, సరిగొండపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజ నేయులు పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన కోఆర్డినేటర్ నిశ్శంకర నివాసరావు, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో వైసీపీని పునాదులతో సహా పెకిలించాలి

- జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు
- యువత నిరుద్యోగంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- వైసీపీ నేతల దోపిడీకి రాష్ట్ర ప్రజలు బలవుతున్నారు
- ప్రజల భూములను దోచుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం
- కుప్పం ప్రజలకు చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో
- ఓటుతో ఫ్యాను రెక్కలు ఊడి కింద పడాలి
- ఎన్నికల ప్రచారంలో నారా భువనేశ్వరి పిలుపు

**కుప్పం/రామకుప్పం:** ఈ ఎన్నికల్లో రాష్ట్రమంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలిం చాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు బుధవారం రామకుప్పం మండలంలో నారా భువనేశ్వరి పర్యటించారు. రామకుప్పం సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైసీపీ పాలనలో రాష్ట్రమం తా అంధకారమైంది. అన్ని వర్గాలు బాధితులుగా మారారు. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై వైసీపీ నేతలు దాడులు, హత్యలతో బెదిరింపులకు పాల్పడ్డారు. ముఖ్యంగా టీడీపీ కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఓటును ఆయుధంగా మలచుకుని చిత్తు చిత్తుగా ఓడిరచాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనలో మహిళలకు భద్రత లేదు. గంజాయి మత్తులో మహిళలపై వైసీపీ నేతలే అత్యాచారాలు, హత్యలకు పాల్పడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైతే కనీసం ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు. వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా రాష్ట్రం దోపిడీకి గురైంది. ఇసుక, మద్యం, మైనింగ్, భూకబ్జాలతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశారు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నారు. కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. యువతకు ఉద్యోగాలు లేవు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా, సంక్షేమాన్ని అందించేలా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారు. అన్నింటినీ అమలుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమిని గెలిపించాలని కోరారు.

### ల్యాండ్ టైటిలింగ్ చట్టం దోచుకునేందుకే..

జగన్మోహన్‌రెడ్డికి భూదాహం పెరిగింది. అందుకే వైసీపీ నేతలందరికీ రాష్ట్ర ప్రజల భూములను దోచిపెట్టేందుకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకువచ్చాడు. జగనన్న భూరక్ష ముసుగులో జగనన్న భూభక్ష పథకాన్ని జోరుగా సాగించేందుకు కుట్ర పన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గ్రహించాలి. తాతముత్తాతల నుంచి వంశపారంపర్యంగా మనకు సంక్రమించిన ఆస్తులను వైసీపీ ప్రభుత్వం లాక్కునేందుకు దుర్మార్గపు చట్టాలను మనపై రుద్దుతోంది. ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకించాలి. మీ భూములు మీకు ఉండాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడిరచాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం పెడతారు.

### కుప్పం ప్రజలకు ప్రత్యేక మేనిఫెస్టో

ముఖ్యమంత్రిని చేసిన కుప్పం ప్రజలకు ఏదో ఒకటి చేయాలని చంద్రబాబు నిత్యం తరితపిస్తూ ఉంటారు. కుప్పం నియోజక వర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రానున్న ఎన్నికల సందర్భంగా కుప్పం ప్రజలకు ప్రత్యేక మేనిఫెస్టోను 20 పాయింట్లతో ప్రకటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే వాటిని నెరవేరుస్తారు. కుప్పంలో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చే పోలింగ్ బూత్ ప్రాంతాన్ని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను. కుప్పం అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. రాక్షస పాలనను గద్దె దించి ప్రజా ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నిక ల్లో చురుకుగా పాల్గొనాలని కోరుతున్నాను. టీడీపీ కార్యకర్తలు మే 13 వరకు సైకిల్ స్పీడు పెంచాలి. అడ్డొచ్చిన వాడిని తొక్కుకుని అయినా సరే ముందుకు వెళ్లాలి తప్ప..ఎక్కడా వెనక్కి తిరిగి చూడకూడదు. కూటమి అభ్యర్థులకు పట్టం కట్టి ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.







### ప్రజలతో మమేకమవుతూ జోరుగా ప్రచారం

కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. గ్రామ గ్రామాన భువనేశ్వరికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. పార్టీ కార్యకర్తలు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతున్నారు. రామకుప్పం మండలంలోని రామకుప్పం, బందార్లపల్లి, నెర్నెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని భువనేశ్వరి పూర్తి చేశారు. ఆమె ప్రసంగంతో వారిలో చైతన్యాన్ని నింపుతున్నారు.

ఓటు విలువను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల వైఫల్యాలు, దుర్మార్గాలను ప్రజలకు కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నారు. ఆమె ప్రచారానికి అన్ని వర్గాల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024

# చెల్లని చెక్కు.. రేవంత్ ప్రభుత్వం

- రైతుబంధును ఆపింది వారే
- బీఆర్ఎస్ నేత రావుల ధర్‌రెడ్డి



**హైదరాబాద్, మహానాడు:**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్దేశ పూర్వకంగా రైతుబంధును కాంగ్రెస్ పార్టీ ఆపిందని బీఆర్ఎస్ నేత రావుల ధర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ భయంతోనే రైతు బంధును మళ్లీ మొదలుపెట్టారు. రైతు బంధును ఎన్నికల కమిషన్ ఆపమని చెప్పింది. ఆ విషయంలో పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి మాటలు నిజమా? భట్టి మాటలు నిజమా? అని ప్రశ్నించారు. రైతుబంధు విషయంలో బీఆర్ఎస్ ఎక్కడా ఫిర్యాదులు చేయలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెల్లని చెక్కు లాంటిదని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని ఊదరగొట్టారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారాయి. సర్వే నివేదికలు చూస్తే రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి దిమ్మ తిరగ టం ఖాయమన్నారు. వాగ్దానాల వరద, నోటి దురద, అబద్ధాల బురద తప్ప రేవంత్ రెడ్డి దగ్గర ఏం లేద న్నారు. ఆయన దేవుళ్లపై ఎందుకు ప్రమాణాలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

# అబద్ధాల్లో కేసీఆర్ కుటుంబం, రేవంత్‌కు ఆస్కార్

- రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం ఫెయిల్
- అందుకే ఆయన ప్రసంగాల్లో అసహనం
- ఎన్నికలకు ముందు రైతుబంధు ఎందుకివ్వలేదు
- తెలంగాణలో బీజేపీకి అత్యధిక స్థానాలు ఖాయం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, మహానాడు:**
రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం తమకు అనుకూలంగా మారిందని, వారి ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తూ స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారుప. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బుధవారం మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ లబ్ధిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని వివరించారు. ఇందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని, దీనిపై ఎటువంటి అనుమానాలు లేవన్నారు. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు పదేళ్ల అవకాశమిచ్చారు. ఈసారి మెజారిటీ ఓట్లు, సీట్లు బీజేపీకే వేయాలని నిర్ణయించుకున్నారు. ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో ఈ అసహనం కనబడుతోందన్నారు. ఇద్దరు, ముగ్గురు జర్నలిస్టులను జైలులో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్ రెడ్డి ప్రకటనలు ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు.

**అబద్ధాల్లో కేసీఆర్ కుటుంబం, రేవంత్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు**

బూతులు మాట్లాడటం, కోతలు కోయడం, ట్యాక్స్ వసూలు చేయడం తప్ప వేరే విషయం తెలియదరి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రీసెర్చ్ టీమ్ పెట్టుకుని ఏ తిట్లు తిట్టాలి, ఏ వీడియో ఫేక్ చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నారు. రేవంత్ చెప్పేదొకటి.. చేసేదొకటని మండిపడ్డారు. బీజేపీకి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేయడంలో రెండు పార్టీలు



పోటీపడుతున్నాయి. అబద్ధాల ప్రచారంలో కల్వకుంట్ల కుటుంబా నికి, రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు. తెలంగాణకు యూరియా పరిశ్రమ తీసుకొస్తే, పేదల ఇళ్లకు వెలుగులు తీసుకొస్తే అది గాడిద గుడ్డులా కనబడుతుందా? గెలవలేని సీట్లకు కేంద్రమంత్రి పదవి ఇప్పిస్తానని రేవంత్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసాను కేంద్ర ఎన్నికల సంఘం ఆపింది. ఎన్నికలు వస్తాయని ముందే తెలిసినా.. రైతుభరోసా ఎందుకివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా.. తెలంగాణలో బీజేపీ రెండంకెల మార్కు దాటడం ఖాయం. మే 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం బహిరంగ సభలో మోదీ పాల్గొంటారని వివరించారు.

# పెనమలూరులో వైసీపీ ప్రలోభాల పర్వం

- జోగి రమేష్ ఫ్లాట్‌లో వస్తువుల స్వాధీనం

**పెనమలూరు, మహానాడు:**
కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఓటర్ల ప్రలోభాల కోసం ఉంచిన వివిధ రకాల వస్తువులను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. గంగూరు ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌ను పెనమలూరు వైకాపా అభ్యర్థి జోగి రమేష్ అద్దెకు తీసుకున్నారు. అందులో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు గృహోపకరణ వస్తువులు, నగదు దాచి ఉంచారని సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు రావడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అక్కడికి వెళ్లింది. తాళం వేసి ఉన్న ఫ్లాట్‌లోకి ప్రవేశించడానికి గంటన్నర సమయం పట్టింది. పెనమలూరు పోలీసుల సహకారంతో తాళం పగులగొట్టి లోపలికి వెళ్లిన అధికారులు అక్కడ పింగాణి సెట్స్, ఫ్లాస్కులు, ఇతర వస్తువులను గుర్తించారు. వీటితో పాటు వైకాపా అభ్యర్థి జోగి రమేష్ ఫొటో ముద్రించి ఉన్న టోపీలు, టీ షర్టులు, బ్యాగులు స్వాధీనం చేసుకున్నారు.

# గుంటూరులో అసంపూర్తి వంతెనలు

- నరక యాతనలో నగర ప్రజలు
- పరిశీలించిన టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**
టీడీపీ ప్రభుత్వం రాగానే అసంపూర్తి వంతెనలను, రహదారు లను పూర్తిచేసి సమస్యలు పరిష్కరిస్తామని గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నగరంలో అసంపూర్ణంగా ఆగిన వంతెనల నిర్మాణాలను బుధ వారం పరిశీలించారు. ప్రస్తుత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శ్యామలా నగర్, గుంటూరు-నందివెలుగు రోడ్డు, శంకర్ విలాస్ దగ్గర 75 ఏళ్ల పురాతన వంతెనలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ఎన్నో ప్రయత్నాలు చేసినా జగన్ ప్రభుత్వం సహకారం లేక ఆగిపోయాయని



విమర్శించారు. టీడీపీ రాగానే త్వరితగతిన వంతెనల నిర్మాణాలు కార్యరూపం దాల్చేలా పాటుపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, ఈరంటి హరిబాబు, వేములపల్లి రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికులకు ఉపాధి హామీ : మంత్రి కొండా సురేఖ

**దుబ్బాక, మహానాడు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేనేత కార్మి కుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ అన్నారు.

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా దుబ్బాకలోని చేనేత సహకారం సంఘం కర్మాగారంలో బుధ వారం ఆమె ప్రచారం చేపట్టారు. కర్మాగారంలో పనిచేస్తున్న చేనేత కార్మికులను కలిసి వారితో మాట్లాడారు. నేత కార్మికు లను ఉపాధి హామీలో భాగం చేసే దిశగా రాహుల్ గాంధీతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

# రాక్షస పాలనను అంతం చేద్దాం

- సినీ హీరో నారా రోహిత్

**కావలి:** వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని మొన్నేదిన్నేపాలెంలో ఎన్డీయే కూటమికి మద్దతుగా బుధవారం రోహిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన వైసీపీ పాలన అప్పులతో లంకలా తయారైందని విమర్శించారు. ఈ ప్రచారంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయణరావు, తాడికొండ సాయికృష్ణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, నిరుద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.



## ఇక్కుర్తిలో చదలవాడకు బ్రహ్మరథం



**నరసరావుపేట రూరల్:**
నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు బుధవారం నరసరా వుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది పార్టీలో చేరారు. గ్రామస్తులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపారులకు అండగా కూటమి ప్రభుత్వం

- జగన్ పాలనంతా వేధింపులు, దాడులు, దౌర్జన్యాలే
- లావు కృష్ణదేవరాయలు, చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట:**
వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని నరస రావుపేట టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు కృష్ణదేవ రాయలు, చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో కపిలవాయి విజయ్‌కుమార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన వెండి, బంగారం, డైమండ్స్, నగల వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పన్నుల మోత, పోలీసుల వేధింపులతో వ్యాపారులను ముప్పు తిప్పలు పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వంలో ఎటువంటి సమస్యలున్నా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోల్డ్ మర్చంట్ బులియన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, నరసరావుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వేల్పుల సింహాద్రి యాదవ్, వీరవల్లి వరదయ్య తదితరులు పాల్గొన్నారు.




# కూటమి గెలుపునకు ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ ప్రచారం

- జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యమని వెల్లడి

**అమరావతి, మహానాడు:**
ఉద్యోగులను శత్రువులుగా చూస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా, కూటమి గెలుపు కోసం ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ చేపట్టిన ప్రచార యాత్ర బుధవారం ముగిసింది. అనంతపురంలో ఎన్నికల ప్రచార యాత్ర ముగింపు సమావేశం జరిగింది. పార్టీ అధ్యక్షుడు పాలంకి సుబ్బరాయన్ మాట్లాడుతూ కూటమి 151 సీట్లు గెలవబోతుందని తెలిపారు. టీడీపీ అనంతపురం అభ్యర్థి దగ్గుబాటి మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్లు పడేలా చర్యలు తీసుకుంటామని, పెన్షనర్ల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు.

ఈ సమావేశంలో సెక్రటరీ జనరల్: బి.పెద్దన్న గౌడె, రాష్ట్ర కార్యదర్శి పి.యస్.ఎన్.మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ రామప్ప, ట్రెజరర్ తూము నాగభూషణం, కె.వెంకటేశ్వరరావు, రామకృష్ణ, వెంకట రమణ, ప్రభాకర్, పాల్గొన్నారు.


# మంచి నాయకుడిని ఎన్నుకోండి

- ఎస్టీ మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

**కుప్పం:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రామకుప్పం మండలం వీర్నమల గ్రామంలో ఎస్టీ మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళలపై అరాచకాలు పెరిగా యి. మహిళలు తమకు మంచి చేసే నాయకులు ఎవరో ఆలోచించాలి. మీ సొమ్ము తినే దొంగ నాయకు లు కావాలా? మీకు సంపదను తెచ్చిపెట్టే నాయకుడు కావాలా? తేల్చుకోవాలని కోరారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే లక్ష ఓట్ల మెజార్టీ ఖాయమనిపిస్తోందన్నారు. కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త పి.ఎస్.మునిరత్నం మాట్లాడుతూ కుప్పం లో అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. మరో సమన్వయకర్త మనోహర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ముసలిమడుగు చెరువు వచ్చిందంటే అది చంద్రబాబు చూపిన



చొరవే. వీర్నమల ప్రాంతంలో పరిశ్రమ పెడితే యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని కోరారు. రామకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పోవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు.




# ముగ్గురు పోలీసు అధికారులపై ఈసీ వేటు

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. మాచర్ల సీఐ పి. శరత్‌బాబు, కారంపూడి సీఐ చిన్నమల్లయ్య, వెల్దుర్తి ఎస్ఐ వంగా హరిలను బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. కిందిస్థాయి అధికారులకు వెంటనే బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. వారికి ఎన్నికల విధులు అప్పగించొద్దని స్పష్టం చేసింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

9

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, మే 2024



# విజయవాడ నగర వీధుల్లో ఎన్డీఏ అగ్ర నేతల విహారం

- ప్రధాని మోదీ గారితో కలసి పవన్ కళ్యాణ్ , చంద్రబాబు గార్ల రోడ్ షో
- బ్రహ్మరథం పట్టిన బెజవాడ జనం
- మోదీ చిత్రపటాలతో మహిళల పాదయాత్ర
- బందరు రోడ్డుని ముంచెత్తిన మూడు పార్టీల జెండాలు, అభిమానులు
- కూటమి షో సూపర్ సక్సెస్‌తో మూడు పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం




**విజయవాడ, మహానాడు:**

కనకదుర్గమ్మ కొలువైన ఇంద్రకీలాద్రి సాక్షిగా బెజవాడ పురవీధులు ఎన్డీఏ కూటమి పక్షాల వికసిత నినాదాలు మిన్నంటాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కలసి భాగస్వామ్య పక్షాల అగ్రనేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు నిర్వహించిన భారీ రోడ్ షో జయహో మోదీ జీ.. జయజయహో పవన్, జయహో చంద్రబాబు నినాదాలతో మారుమోగింది. బందరు రోడ్డులో ఎన్డీఏ అగ్రనేతలు ప్రచార రథంపై విహరించగా దేశ ప్రధానితో పాటు జనసేన, టీడీపీ



అధినేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బుధవారం సాయంత్రం ఈ మెగా ఈవెంట్ కి రాజధాని నగరం విజయవాడ వేదిక అయ్యింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి పక్షాలతో కలసి సభలు నిర్వహించిన ప్రధాన మంత్రి మోదీ , తుది అంకంలో రాజధాని నగరంలో రోడ్ షోతో ప్రచారాన్ని ముగించారు. మూడు పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.

బుధవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. ప్రజల జయజయధ్వానాల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార రథం ఎక్కి రోడ్ షో లో పాల్గొన్నారు. ప్రధానితో పాటు అగ్రనేతల రాక నేపథ్యంలో ఎం.జి.రోడ్డుకి ఇరు వైపులా బారికేడ్లతో మూడంచెల రక్షణ వలయం ఏర్పాటు చేసి రోడ్ షో తిలకించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే ఈ మెగా రోడ్ షోని తిలకించేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లాతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి మూడు పార్టీల శ్రేణులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. గ్యాలరీల్లో కిక్కిరిసిన జనాలు మోదీ గారికి, పవన్ కళ్యాణ్ గారికి, చంద్రబాబు నాయుడు గారికి మద్దతుగా నినాదాలు చేస్తుండగా ముగ్గురు నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సా.



మున్సిపల్ స్టేడియం, లబ్బీపేట, పీవీపీ, డీవీ మేనర్ హోటళ్ల మీదుగా సుమారు రెండు కిలోమీటర్లు గంటకు పైగా ఈ రోడ్ షో సాగింది. ప్రచార రథానికి ముందు మహిళలు మోదీ గారి చిత్రపటాలతో పాదయాత్రగా కదలగా, తరలివచ్చిన ఆశేష జనవాహినికి అభివాదం చేస్తూ మూడు పార్టీల అగ్రనేతలు ముందుకు కదిలారు. వికసిత్ భారత్ టార్గెట్ 2047, మోదీ జీకి విజయం కలగాలి అంటూ ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ గారికి, చంద్రబాబు నాయుడు గారికి మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా బ్యానర్లు ప్రదర్శిస్తూ సందడి చేశారు. నగరంలోని గుజరాతీ ఆడపడుచులు గ్యాలరీల్లో సంప్రదాయ నృత్యాలతో ప్రధానికి, టీడీపీ, జనసేన అధినేతలకు స్వాగతం పలికారు.

ఎన్డీఏ అగ్రనేతల రోడ్ షోలో బందరు రోడ్డు మొత్తం మూడు పార్టీల జెండాలతో నిండిపోయింది. రోడ్ షో





సాగినంతసేపు ప్రధాని చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేస్తూ కనిపించారు. పవన్ కళ్యాణ్ , చంద్రబాబు మద్దతుగా తరలివచ్చిన జనవాహినికి నమస్కరిస్తూ ముందుకు సా. ముగ్గురు నేతలపై ప్రజలు పూల వర్షం కురిపించగా భద్రతా కారణాల దృష్ట్యా ఎస్పీజీ నాయకులకు రక్షణ వలయంలా నిలిచారు. అమరావతి రైతులు కూటమి నేతల రోడ్ షోకి సంఘీభావంగా తరలివచ్చారు. ?

రాత్రి 8 గంటలకు బెంజి సర్కిల్ వద్ద ముగిసిన ఈ రోడ్ షో కూటమి శ్రేణుల్లో జోష్ నింపింది.

# శాసనసభలో మహిళల్ని అగౌరవపరిచిన వైసీపీని ఇంటికి పంపిద్దాం

- వైసీపీ ప్రలోభాలకు లొంగితే భవిష్యత్తు నాశనం
- కూటమి ప్రభుత్వంలో జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం
- సంపద సృష్టించి సంక్షేమాన్ని అందిస్తాం
- యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మద్యం, గంజాయి అమ్ముకునే వాళ్ల వల్ల కాదు
- కూటమి ప్రభుత్వం రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ ఇస్తాం
- కూటమి అభ్యర్థులను గెలిపించండి
- గన్నవరం వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్

**గన్నవరం, మహానాడు:**

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపని... ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వని... నిండు శాసనసభలో ఆడబిడ్డలను అగౌరవపరిచిన.... రైతులకు సాగు, ప్రజలకు తాగు నీరు అందించలేని వైసీపీ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో చిత్తు



చిత్తుగా ఓడిపోతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రకృతి వనరులైన ఇసుక, మట్టి, గనులను ఇష్టానుసారం దోచుకున్నారని, గతంలో రూ.1800 ఉన్న ఇసుకను రూ.5 వేలుకు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక అందిస్తామని, సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరిగెట్టిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం గన్నవరం నియోజకవర్గం హనుమాన్ జంక్షన్ లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “ఇంకా ఎన్నికలకు నాలుగు రోజులే సమయం ఉంది. మన భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఎన్నికలు ఇవి. ప్రతి ఒక్కరూ ఎంతో జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలి. కూటమి తరఫున గన్నవరం నుంచి పోటీ చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు, నూజివీడు నుంచి పోటీ చేస్తున్న కొలుసు పార్థసారథి, మచిలీటప్నం ఎంపీగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరి వీళ్లంతా వైసీపీ నుంచి బయటకు వచ్చిన వారు. వైసీపీలో దాస్యం చేయలేక, ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టలేక బయటకు వచ్చి కూటమి తరఫున బరిలో నిలబడ్డారు. వారిని గెలిపించే బాధ్యత మనదే.

**వంశీకి ఓటు వేస్తే... ఆడబిడ్డలను అగౌరవపరిచినట్లే**

2014లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలకు మద్దతుగా నిలబడ్డాను. ఆ సమయంలో వల్లభనేని వంశీకి మద్దతుగా ప్రచారం చేశాను. ఆ సమయంలో ఆయన నాతో ఒక మాట చెప్పాడు. మీరు చెప్పడం వల్లే ఎప్పుడు నాకు ఓటు వేయని కొన్ని ప్రాంతాల్లో ఓట్లు పడ్డాయని చెప్పారు. ఆయన వివేకం ఉన్న నాయకుడు, ప్రజలకు మంచి చేస్తాడని భావించి ఆ రోజు అండగా నిలబడ్డాను. కానీ ఆయన ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసి వైసీపీలో చేరాడు. రాజకీయాల్లో విభేదాలు సహజం. పాలసీలపరంగా అభిప్రాయభేదాలు ఉండొచ్చు. నేను కూడా చంద్రబాబు గారితో పాలసీలపరంగా విభేదించాను. అంతే తప్ప వ్యక్తిగత దూషణలకు ఏనాడు పాల్పడలేదు. ఇంట్లో ఆడవాళ్లను అగౌరవపరిచేలా మాట్లాడలేదు. వంశీ మాత్రం ఎన్డీఆర్ గారి కుమార్తె, చంద్రబాబు సతీమణి మతి భువనేశ్వరి గారిని తూలనాడటం బాధనిపించింది. జగన్ తో నాకు, చంద్రబాబు గారికి రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. ఏనాడు కూడా మేము మతి భారతీ గారిని ఒక్క మాట అనలేదు. జనసేన మద్దతుదారులకు ఒకటే విన్నవిస్తున్నాను... వంశీకి ఓటు వేస్తే ఆడబిడ్డలను అగౌరపరిచే వ్యక్తికి మద్దతు తెలిపినట్లే. ఆడబిడ్డలను అగౌరపరిచే నైజం ఉన్నవాళ్లు గెలిస్తే... రేపు మన ఇంట్లో ఆడబిడ్డలను కూడా ఇలానే దూషిస్తారు. ఎమ్మెల్యే ఓటు నాకు వేసి ఎంపీ ఓటు ఎవరికైనా వేసుకోండి అని వంశీ ఓటర్లకు చెబుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఆయన ప్రలోభాలకు, ఆయన ఇచ్చిన రూ.2 వేలకు మనం లొంగిపోతే మన భవిష్యత్తును మనం నాశనం చేసుకున్నట్లే. ఈ ఎన్నికల్లో సరైన వ్యక్తిని ఎన్నుకోవడం చాలా అవసరం. వంశీలా యార్లగడ్డ వెంకట్రావు గారికి బూతులు తిట్టడం రాదు. సంస్కారం ఉన్న వ్యక్తి. రాజకీయాలను రాజకీయాలుగానే చూస్తాడు తప్ప బూతులు తిడుతూ నీచంగా మాట్లాడడు. గత ఎన్నికల్లో కేవలం అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అయినా ఎక్కడికి పారిపోలేదు. ఓట్లు వేసిన ప్రజల కోసం నిలబడే ఉన్నాడు. ఇలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే మన భవిష్యత్తు బాగుంటుంది.

**పోలవరం కుడి కెనాల్‌ను ఏలూరు కెనాల్‌తో అనుసంధానం చేస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బందరుపోర్టును సకాలంలో పూర్తి చేస్తాం. గన్నవరం ఎయిర్ పోర్టు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తాం. మచిలీపట్నం-కల్లూరు బైపాస్ రోడ్డును నిర్మిస్తాం. బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్ గా అభివృద్ధి చేసి రూ. 12 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. మల్లవల్లి రైతులకు అండగా ఉండటంతో పాటు... మల్లవల్లి ఎస్ఈజెడ్ లో పూర్తిస్థాయిలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. ఇండస్ట్రియల్ పార్క్ ఏ ఉద్దేశంతో ఏర్పడిందో.. దానిని నెరవేరుస్తాం. నియోజకవర్గంలో రెండు అండర్ పాస్



లు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.. వాటి నిర్మాణానికి బాధత్య తీసుకుంటాం. చిశీతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. పామాయిల్ పంటకు రాయితీలు కల్పిస్తాం. రామవరప్పాడు ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. కేసరపల్లి బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కెనాల్ ను ఏలూరు కెనాల్ తో అనుసంధానం చేసి సాగు, తాగు నీటి కష్టాలు తీరుస్తాం.

**మద్యం, గంజాయి అమ్మేవాడు ఉద్యోగాలు ఇస్తాడా..?**

మాట్లాడితే క్లాస్ వార్ ... క్లాస్ వార్ అని కథలు చెప్పే జగన్... అధికారంలోకి రాగానే ఒక్క మద్యం అమ్మకాల్లోనే రూ.41 వేల కోట్లు దోచేశాడు. ఇసుకలో మరో రూ. 40 వేల కోట్లు దోచుకున్నాడు. రూ. 450 కోట్ల భవననిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పక్కదారి పట్టించాడు. మద్యం, గంజాయి అమ్మే ఇలాంటి వ్యక్తి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగలడా..? బాధ్యతగా ఉండే వాడు అయితేనే యువతకు న్యాయం చేయగలడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాం. పోలీస్ వ్యవస్థలో ఖాళీలను భర్తీ చేస్తాం. సీపీఎస్‌కు ఏడాదిలోగా పరిష్కారం చూపిస్తాం. భవన నిర్మాణ కార్మికులతో పాటు ముఠా కూలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. తాత్కాలికమైన ప్రలోభాలకు, వైసీపీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఓటు వేస్తే మన భవిష్యత్తను మనమే నాశనం చేసుకున్నట్లే. ఈ ఎన్నికల్లో ధర్మందే విజయం.. పొత్తుదే గెలుపు... కూటమిదే పీఠం.

**వైసీపీకి ఓటు వేస్తే మన ధర్మాన్ని మనమే అవమానించినట్లు**

విజయవాడ కనకదుర్గమ్మ రథానికి ఉండే వెండి సింహాలు మాయమైతే... వైసీపీ నాయకులు ఏం మాట్లాడారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ఆ వెండి సింహాలతో మేడలు, మిద్దెలు కట్టుకుంటారా అని హేళనగా మాట్లాడారు. కాల్ మనీ కేసులో పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన వ్యక్తికి దుర్గ గుడి ఛైర్మన్ పదవి ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్లు ముద్రించి డబ్బులు దోచేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో దాదాపు 200 పైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాలను అపవిత్రం చేశారు. ఒక్కరంటే ఒక్కరిని కూడా వైసీపీ ప్రభుత్వం పట్టుకోలేదు. ఒక్క హిందూ మతాన్నే కాదు అన్ని మతాలను చిన్నచూపు చూశారు. మసీదుల అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వలేదు. వైసీపీ కి మరోసారి ఓటు వేస్తే మన సనాతన ధర్మానికి తూట్లు పొడిచినట్లే.

**కూటమి నాయకులను నిండు మనసుతో ఆశీర్వదించండి**

వైసీపీ కనుసన్నల్లో ఏ స్థాయికి అయినా వైసీపీ నాయకులు దిగజారిపోతారు. యుద్ధం కూడా కొన్ని నియమాలతో చేస్తారు. రాష్ట్ర రాజకీయాల్లో నియమాలు లేవు. దిగజారిపోయాయి. జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నాడు.. అందరూ ఒక్కటై నన్ను ఓడించాలని చూస్తున్నారని ప్రజల మధ్య సింపతి నాటకాలు ఆడుతున్నాడు. ప్రతిపక్షాలు ఉన్నది జగన్ ను గెలిపించడానికా..? మేము గెలవడానికా..? ఇంత చిన్న లాజిక్ మరిచిపోయి డ్రామాలు ఆడుతున్నాడు. అధికారం ఉంది కదా అని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కడినైనా నామినేషన్ వేయనిచ్చావా..? ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ అధికారులను మారుస్తుంటే ప్రతిపక్షాలపై పడి ఏడుస్తున్నాడు. అభివృద్ధి, సంక్షేమం పక్క పక్కన ఉండాలి. డబ్బులు లేకపోతే సంక్షేమం చేయలేం. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తాం. యువత ఒక్కటే తేల్చుకోవాలి. మార్పు కోసం ముందుకు వెళ్లకపోతే రౌడీయిజం చేసే నాయకులకు భయపడి బతకాలి. మీ కోసం నిలబడే నాయకుల సమూహం అండగా ఉంది. ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు అనే ఆయుధంతో వైసీపీ అవినీతి కోటలు బద్ధలు కొట్టండి.

కూటమి తరఫున మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి, గన్నవరం నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావు, నూజివీడు నుంచి కొలుసు పార్థసారథి, పెనమలూరు నుంచి బోడే ప్రసాద్, దెందులూరు నుంచి చింతమనేని ప్రభాకర్ పోటీ చేస్తున్నారు. వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలి”ని ప్రజలను కోరారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144